# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం । 3 । నవంబర్ । 2024 । పేజీలు : 20




### కార్తీక దీపోత్సవంతో పాల్గొనే భక్తులకు రెండు మట్టి ప్రమిదలు, నూనె, వత్తులు ఉచితంగా అందిస్తాం

మహిళా భక్తులకు ఉచితంగా పసుపు, కుంకుమ

ప్రధాన దేవాలయాల్లో మహిళా భక్తులకు బ్లౌజ్ పీస్‌ల పంపిణీ

మంత్రి కొండా సురేఖ




8 లో

# కురిసిన వర్షం.. తడిసిన వరి ధాన్యం

ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మొదలుకాని కాంటాలు

అకాల వర్షంతో అవస్థలు పడుతున్న రైతన్నలు



8 లో



# కులాల లెక్క తేల్చేందుకే సర్వే




బహిరంగ విచారణ వివరాలను ప్రభుత్వానికి అందచేస్తాం

బీసీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ గోపిశెట్టి నిరంజన్

బీసీ కమిషన్‌కు వెల్లువెత్తిన వినతులు

హనుమకొండలో ఉమ్మడి జిల్లా స్థాయి ప్రజాభిప్రాయ సేకరణ

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ , నవంబర్ 02, తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషా ఖరారు చేసే అంశంపై నిర్వహించిన బహిరంగ విచారణలో వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి ప్రభుత్వానికి వివరాలను అందచేస్తామని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో దామాషా పై నిర్వహించిన మిగతా 2లో..

# కులగణనపై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయి

ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

ఈ నెల 6 నుండి ఇంటింటి సర్వే

7 లో



## ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే...
# ప్రాణాల మీదకొచ్చింది

కాటారం ఆసుపత్రిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

సాధారణ ప్రసవం కోసం వైద్యురాలి అత్యుత్సాహం

మొదటి కాన్పు లోనే నరకయాతన అనుభవించిన గర్భిణి

పరిస్థితి విషమించడంతో జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలింపు

ఆపరేషన్ అనంతరం బిడ్డ మృతి తల్లి ప్రాణాలు కాపాడిన వైద్యులు

కాటారం వైద్యురాలిపై డిఎంహెచ్ ఓ కు బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు

2 లో



# కులాల లెక్క తేల్చేందుకే సర్వే

మొదటి పేజీ తరువాయి..

ప్రజాభిప్రాయ సేకరణ బహిరంగ విచారణ అనంతరం బీసీ కమిషన్ బృందం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ బహిరంగ విచారణ ముందు భద్రకాళి అమ్మ వారి దర్శనం చేసుకోవడం జరిగిందన్నారు. ఒక బృహత్తర కార్యక్రమం ప్రారంభానికి ముందు సభ్యులతో కలిసి అమ్మవారి దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. బీసీ సంఘాల ప్రతినిధులు జనాభా దామాషా ప్రకారం రాజకీయాల్లో కూడా తమకు తగిన ప్రతినిధ్యం కల్పించాలని వివిధ కుల సంఘాల ప్రతినిధులు కోరారని తెలిపారు. బీసీ కులాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని, బీసీలపై దాడులు అరికట్టేందుకు అట్రాసిటి చట్టం తీసుకు రావాలని అభిప్రాయాలు విజ్ఞప్తుల ద్వారా తెలిపినట్లు తెలిపా రు. దూదేకులు , ఇతర మైనార్టీ వర్గాల వారు కూడా తమకు ఇతర కుల స్తుల మాదిరిగా అవకాశం కల్పించాలని కోరారని చెప్పారు. కుల నిర్మూ లన సంఘం వారు రిజర్వేషన్ జాబితాలో ఐదు శాతము నో క్యాస్ట్ వారికి రిజర్వేషన్ ను కేటాయించాలని వినతి పత్రాన్ని అందించినట్లు తెలిపారు.



బహిరంగ విచారణ సందర్భంగా పలువురు మహిళలు బాలికల హాస్టల్ లో సౌకర్యాలు లేవని, సమస్యలు నెలకొని ఉన్నాయని తమకు ఫిర్యాదు చేశారని చెప్పారు. వారి ఫిర్యాదు మేరకు సమావేశ అనంతరం నెలకొన్న సమస్యల పరిశీలన నిమిత్తం బాల సముద్రంలోని హాస్టల్ కి వెళ్లి పరిశీలిస్తామన్నారు. బహిరంగ విచారణ కు వివిధ కుల కుల సంఘాల ప్రతినిధులకు, ప్రజలకు , అధికారులు ఎంతో సహకరించారని, వారందరికి ధన్యవాదాలు తెలిపారు. బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్ మాట్లాడుతూ బహిరంగ విచారణలో వచ్చిన ప్రతి విజ్ఞప్తిని ప్రభుత్వానికి వివరిస్తామన్నా రు. సామాజిక ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి రాజకీయ సర్వేలో పాల్గొ నాలని కోరారు. సర్వే ఆధారంగానే భవిష్యత్ ఆధార పడి ఉండనుం దని తెలిపారు. బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిర సురేందర్ , బాల లక్ష్మిలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో దామాషాపై ప్రజాభి ప్రాయ



సేకరణ కు బీసీ కమిషన్ బహిరంగ విచారణ చేపట్టినట్లు తెలిపారు. సామాజిక ఆర్థిక విద్య, ఉద్యోగ, ఉపాధి రాజకీయ కుల సర్వే కోసం ఎన్యుమరేటర్లు వచ్చినప్పుడు ప్రజలు సరైన సమాచారం ఇవ్వాలన్నారు. సర్వే సందర్భంగా ఇచ్చే సమాచారం ఆధారంగానే ప్రభుత్వం ఫలాలు అందుతాయన్నారు. అనంతరం హనుమకొండ ,వరంగల్, ములుగు , జనగామ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావిణ్య, డాక్టర్ సత్య శారదాదేవి, దివాకర్, రిజ్వాన్ భాషా షేక్‌లు మాట్లాడారు.

### బీసీ కమిషన్‌కు వెలువెత్తిన వినతులు

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన బహిరంగ విచారణలో బీసీ కమిషన్‌కు వినతులు వెలువెత్తిన వచ్చాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 230 వినతులు వచ్చినట్లు తెలిపారు. హనుమకొండ, వరంగల్ 142, జనగామ 29, మహబూబాబాద్ 26, భూపాలపల్లి 28, ములుగు జిల్లా నుండి 7 విజ్ఞప్తులు వచ్చినట్లు తెలిపారు. రిజర్వేషన్లు, కులాల స్థితి గతులపై వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజల నుండి అభ్యర్థనలను వినడంతో పాటు లిఖిత పూర్వకంగా అందించిన విజ్ఞప్తులు , దరఖాస్తులను బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ , సభ్యులు జయప్రకాశ్, సురేందర్ , బాలలక్ష్మి లు స్వీకరించారు. తమ తమ సామాజిక వర్గాల వారీగా సరైన అవకాశాలు, ప్రాతినిత్యం , రాజకీయా ల్లో బీసీలకు దక్కాల్సిన అవకాశాలను కల్పించాలని వివిధ కుల సంఘాల ప్రతినిధులు కమిషన్ ముందు తమ అభిప్రాయాలను తెలిపారు. దూదేకుల , ఇతర మైనార్టీ వర్గాల వారు కూడా తమకు ఇతర కులస్తుల మాదిరిగా అవకాశం కల్పించాలని కోరారు. కొన్ని కులాలు ఎస్సీ, ఎస్టీలకు మార్చాలని కోరారు. మరికొన్ని కులాలు రాజకీయ అవకాశాలు కల్పించాలన్నారు. వడ్డెర



కులాన్ని ఎస్టీలో మార్చాలని కోరారు. మరికొన్ని కులాలు ఎస్సీ, ఎస్టీ గ్రూప్ లోకి మర్చాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ జనాభాలో ఏ కులం ఎంత ఉంది... అందలో బీసీ లు ఎంత మందో లెక్క తేల్చేందు కోసమే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సామా జిక, ఆర్థిక , రాజకీయ , విద్య , ఉపాధి సమగ్ర కుటుంబ సర్వే నిర్వ హిస్తుందని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ అన్నారు. సమా జంలోని అన్ని కులాల వారు త్వరలో తమ ఇంటి వద్ద కు వచ్చే ఎన్యూమరేటర్ల కు తమ కులంతో పాటు వారడిగే సమగ్ర సమాచారం అందించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా సేకరించిన నివేదికలు ప్రభుత్వం కు సమర్పిస్తామన్నారు. బీసీ కమిషన్ సభ్యులు రాపోల్ జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, రంగు బాల లక్ష్మీతోకలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ప్రజాభిప్రాయాలు సేకరించారు. ఆరు జిల్లాల నుంచితరలి వచ్చిన బీసీ సంఘాల ప్రతినిధులు, కులస్తుల నుంచి జిల్లాలవారీగా అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన కార్యక్రమం సాయత్రం ఆరు గంటలకు కొనసాగింది. ఆయా జిల్లా నుంచి మొత్తం 230 వినతులు అందినట్లు తెలిపారు. కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్, ములుగు . జనగామ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావిణ్య , డాక్టర్ సత్య శారదాదేవి, దివాకర్, రిజ్వాన్ భాషా షేక్ తదితరులు పాల్గొన్నారు. దరఖాస్తులు అందించేందు కోసం వచ్చిన వారికి ఇబ్బందులు తలెత్తకుండా హెల్ప్‌డెస్క్ , రిజిస్ట్రేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. టోకెన్లు అందచేసి లోనికి అనుమతించారు.









# ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే... ప్రాణాల మీదకొచ్చింది

భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 02 మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే నిండు గర్భిణీ ప్రాణాల మీదకొచ్చింది కాటారం ప్రభుత్వ ఆస్పత్రి జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది మూడు రోజుల క్రితం కాటారం మండలం దంతాలపల్లి గ్రామానికి చెందిన నిండు గర్భిణీ హరిత ప్రసూతి కోసం కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది. సాధారణ ప్రసవం కోసం వైద్యురాలతో పాటు సిబ్బంది ప్రయత్నం చేశారు. మొదటి కాన్పు కావడంతో ఆమె పరిస్థితి తెలిసినప్పటికీ పెద్ద ఆస్పత్రికి రెఫర్ చేయకుండా బాధితురాలికి నరకం చూపించారు. పాప అడ్డం తిరిగి ప్రాణం పోయాక జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు వెంటనే ఆమెకు చికిత్స ప్రారంభించి ఆపరేషన్ చేసి తల్లిని బ్రతికించారు. బిడ్డ మాత్రం మృతి చెందింది. ఈ విషయం బయటకు రాకపోవడంతో శనివారం సోషల్ మీడియాలో ఆసుపత్రిలో జరిగిన ఘటన వెలుగు చూసింది. ఇదిలా ఉండగా హరిత భర్త శనివారం జిల్లా వైద్యాధికారి మధుసూదన్ కు అతని భార్యకు జరిగిన సంఘటనపై లిఖితపూర్వకంగా






ఫిర్యాదు చేశారు. తన భార్యకు ఈ పరిస్థితి కల్పించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు ప్రస్తుతం హరిత జిల్లా ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.

# పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

రాయపర్తి నవంబర్ 2(మేజర్ న్యూస్ సూర్య): రైతులు తాము పండించిన పంటలను దళారుల చేతిలో అమ్ముకొని మోసపోవద్దు అనే ఉద్దేశంతో ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఈ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని గిట్టుబాటు ధర పొందాలని



పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు శనివారం మండలంలోని కిష్టాపురం క్రాస్ రోడ్ వద్ద ఉన్న హరి చందన మోరిపిరాల క్రాస్ రోడ్డు వద్ద ఉన్న భాగ్యలక్ష్మి కాటన్ మిల్లులలో సీసీఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సీసీఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తి మిల్లులో నిబంధనలకు లోబడి పత్తిని అమ్ముకొని క్వింటాల్ కు 7,521 గిట్టుబాటు ధర పొందాలన్నారు రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు తోడుగా ఉంటుందన్నారు రైతులను మోసం చేస్తే ఊరుకునేది లేదన్నారు అలాగే మండలంలోని తిరుమలయ పల్లి గట్టికల్ జగన్నాధపల్లి సన్నూరు గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు సన్నరకం వారి ధాన్యానికి ప్రభుత్వం క్వింటాల్కు 500 రూపాయలను బోనస్ గా ప్రభుత్వం అందిస్తుంది అన్నారు ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకొని ధాన్యాన్ని ఆరబోసుకొని నిబంధనలకు లోబడి సరి అయిన తేమశాతాన్ని చూపించి రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు రైతులకు అన్ని మౌలిక వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు వచ్చే సంవత్సరం జనవరి నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని అందిస్తుందని అన్నారు సన్న బియ్యం ఇవ్వడం వలన ఎలాంటి అవకతవకలు జరగవు అన్నారు ఈ కార్యక్రమంలో ఆమె వెంట



తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ ఏపిఎం కిరణ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హ్యామ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పాలకుర్తి దేవస్థాన చైర్మన్ కృష్ణమాచార్యులు నాయకులు మాచర్ల ప్రభాకర్ కృష్ణారెడ్డి పెండ్లి మహేందర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి ముద్రబోయిన వెంకటేశ్వర్లు వనజారాణి రేవూరి వెంకన్న గోపాల్ రెడ్డి నరసయ్య శ్రీనివాస్ రెడ్డి యాకూబ్ రెడ్డి కుమారస్వామి ఐకెపి సిబ్బంది సీసీఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మావోయిస్టు లేఖలో అసత్య ఆరోపణలు

**దళిత బంధు పథకంలో ఏలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడలేదు**

**ఆరోపణ నిరూపిస్తే రెట్టింపు డబ్బులు ఇస్తా: మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్**



కాటారం, నవంబర్ 02, మేజర్ సూర్య న్యూస్: దళిత బంధు విషయంలో తను దళితుల నుంచి అక్రమ వసూలు పాల్పడినట్లు మావోయిస్టు రాష్ట్ర కమిటీ పేరట విడుదలైన లేఖలో నిజం లేదని కాటారం మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్ శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. దళిత బంధు పథకం లో మొదటి , రెండో విడత లో ఏ ఒక్కరి దగ్గర నుండి డబ్బులు వసూలు చేసినట్లు నిరూపిస్తే ప్రజాక్షేత్రంలో ఎలాంటి శిక్షకైనా సిద్ధంగా ఉంటానన్నారు. డబ్బులు తీసుకున్నానని నిరూపిస్తే వారికి రెట్టింపు డబ్బులు ఇస్తానని తెలిపారు. నా రాజకీయ జీవితంలో 2009 నుండి 2024 వరకు పలుదాపాలుగా వార్డు నెంబర్ ఎంపీటీసీగా ప్రజల మన్నన తో వారి ప్రేమతో గెలుపొందుతూ వచ్చానని సందర్భంగా తెలిపారు. 2009 నుండి 2024 నేను పేద ప్రజల కొరకు గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు ఎంతగానో కృషి చేశానని తెలిపారు. కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు నా ఎదుగుదలను జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారం ఆలోచనలు కలిగించే ప్రేరేపించే ప్రకటనలు కనిపిస్తున్నాయని అన్నారు.. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో రాణిస్తానని ఈ సందర్భంగా తోట జనార్ధన్ తెలిపారు.

## ముదిరాజులను బిసి-డి నుండి ఏలోకి మార్చాలని కమిషన్ కు వినతి



గణపురం నవంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య: ముదిరాజులను బిసి-డి నుండి ఏ,లోకి మార్చాలని కోరుతూ శనివారం హనుమకొండలో జరిగిన బీసీ కమిషన్ కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ముదిరాజ్ సంఘ నేతలు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జోరుకసదయ్య ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి మత్స్య పారిశ్రామిక జిల్లా చైర్మన్ చిలకల పాణి జిల్లా ఉపాధ్యక్షులు చాడకిష్ట స్వామి సద మల్లయ్య మత్స్యశాఖ డైరెక్టర్ బోయిని తిరుపతి జిల్లా యువత అధ్యక్షులు మారబోయిన ధనుంజయ్ ప్రధాన కార్యదర్శి పిట్టల కేశవులు ఉపాధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించండి




**ఉద్యోగుల సమస్యలపై టీ.ఎస్ యూటీఎఫ్ నిరంతర పోరాటం**

**ఈనెల ఆరవ తేదిలోపు ఉపాధ్యాయులు**

**తమ ఓటును నమోదు చేసుకోవాలి**

**టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి**

గీసుగొండ నవంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధ్యాయ,అధ్యాపకుల సమాజం,వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ నిబద్ధత కలిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి ని మరోసారి గెలిపించుకోవాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి విజ్ఞప్తి చేశారు. శనివారం గీసుగొండ మండలం ధర్మారం జెడ్పిహెచ్ఎస్ పాఠశాల, గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కలశాలలో ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి ఉపాధ్యా యులను, అధ్యాపకులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ శాసనమండలి సమయాన్ని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకున్న ఏకైక ప్రతినిధి నర్సిరెడ్డి అని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల అధ్యాపకుల పక్షపాతిగా పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడే ప్రజా నాయకుడిగా ఎన్నో సమస్యలపై శాసనమండలిలో తమ వాయిస్ ను ఫోకస్ చేసి ప్రభుత్వాన్ని నిలదీసిన ఏకైక ఎమ్మెల్సీ అని కొనియాడారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించుకోవడం కోసం ఉద్యోగస్తులు ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని రెండోసారి గెలిపించుకొని ప్రభుత్వ బడుల పరిరక్షణకై పోరాడాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులంతా నవంబర్ ఆరవ తారీకు లోపు తమ ఓటును నమోదు చేసుకొని నర్సిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఇచ్చి గెలిపించుకోవాలని కోరారు. యుటిఎఫ్ పక్షాన నిరంతరం పోరాటాల ద్వారానే ఉపాధ్యాయులు,అధ్యాపకుల, సమస్యలు పరిష్కారం అయ్యాయని,ఇప్పటివరకు సమస్యల పరిష్కార సాధనకే కృషి చేస్తున్న యుటిఎఫ్ అపరిచితంగా ఉన్న సమస్యల పట్ల ఉపాధ్యాయ,ఉద్యోగులను ఏకం చేసి సమస్యల పై ఉద్యమాలకు రూపకల్పన చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ ,ప్రధాన కార్యదర్శి సుజన్ ప్రసాద రావు,కోశాధికారి ఎం డీ రవూఫ్, జిల్లా కార్యదర్శి కందగట్ల రమేష్,మండల బాధ్యులు బి.మల్సూర్, సీతారాం, కె.నీలాద్రి బి.శ్రీనివాస్ , చిలువేరు హరి ప్రసాద్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి**

**రైస్ మిల్లుల వద్ద తాళ్ల పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు**

**ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హనుమకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 02, మేజర్ న్యూస్: జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్ధవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని తెలిపారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని పేర్కొన్నారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళ్లు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జరగవద్దని,






కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని తెలిపారు. రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని తెలిపారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుండి హనుమకొండ, వరంగల్, ములుగు జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సతీష్ శారద, దివాకర, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఎరువుల షాపులలో తనిఖీలు

**మరిపెడ ఏడిఏ ఏర్పుల విజయ్ చందర్**



నర్సింహుల పేట నవంబర్ 2 సూర్య మేజర్ న్యూస్: ఎరువుల షాపుల లో తనిఖీలు మరిపెడ ఏ డి ఏ విజయ్ చందర్.శనివారం మండలం లోని ఎరువుల షాపుల తనిఖీలు భాగంగా ఐదు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. తనిఖీలో స్టార్ట్ రిజిస్టర్స్, బిల్లు బుక్కులు ఈపాస్ మిషన్ లో స్టాక్ మరియు గోడంలో స్టాకు ను, సంబంధిత ఎరువుల లైసెన్సులను తనిఖీ చేశారు. ఎవరైనా దుకాణాదారులు గరిష్ట చిల్లర ధరను మించి ఎరువులు అమ్మినచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టాక్ బోర్డును ప్రతిరోజు నమోదు చేయాలని అందరి దుకాణా దారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గంధం వినయ్ కుమార్, విస్తరణ అధికారి మిరియాల విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీట్ సాధించిన కూనూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి



జఫర్ గడ్, నవంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కూనూర్ ప్రభుత్వ పాఠశాలలో2021-22 సంవత్సరంలో పదవ తరగతి వరకు చదువుకొని ఇంటర్మీడియట్ సైన్స్ గ్రూప్ తో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాలలో చదివి నీట్ జాతీయ పరీక్ష ద్వారా ప్రభుత్వ నిర్మల్ మెడికల్ కాలేజీ లో ఎంబీబీఎస్ సీట్ సాధించిన ఇల్లందుల అజయకుమార్ ను శనివారం ఉదయం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వేజ్ , ఉపాధ్యాయులు గిరిజాకుమారి, స్వరూపరాణి, విజయశ్రీ, కవిత, అనిల్ కుమార్, అలీ, రాథోడ్, రాంబాబు,విజయకుమార్, గ్రామస్తుడు రాజిరెడ్డి ఘనంగా సత్కరించి అభినందించారు.

## రౌడీ షీటర్ పై పీడీయాక్ట్

వరంగల్ క్రైమ్ నవంబర్ 2 సూర్య న్యూస్ : రౌడీ షీటర్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం పీడీయాక్ట్ ఉత్తర్వులు జారీ చేసారు. నగరంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, హత్యకు పాల్పడిన కాశిబుగ్గ, మధురనగర్ ప్రాంతానికి చెందిన గడ్డం సంపత్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ జారీచేసిన పీడీయాక్ట్ ఉత్తర్వులను మీల్స్ కాలనీ ఇన్స్ స్పెక్టర్ వెంకటరత్నం , నిందితుడికి హుజురాబాద్ సబ్ జైల్లో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు గత సెప్టెం బర్ నెల 13వ తేదీన మరో నిందితుడితో కలసి మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో అతి దారుణముగా కొట్టిన సంఘటనతో పాటు ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో దోపిడీ కేసులో అరెస్ట్ చేసి జైలుకు తరలించగా , అలాగే గతంలో తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య కేసు, మరికొన్ని హత్య యత్నం కేసుల్లో నిందితుడు జైలుకు వెళ్ళిన అతనిలో మార్పు రాకపోవడంతో




నిందితుడి పై పిడి యాక్ట్ నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాటం కలిగించే చర్యలకు పాల్పడితే సహించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలతో పాటు పీడీ యాక్ట్ క్రింద కేసు నమోదు చేయబడుతుందని హెచ్చరించారు.

## మెడికల్ కళాశాల నిర్వహణకు ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 2 (మేజర్ న్యూస్): నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో ముందుగా మెడికల్ కళాశాలలో క్లాస్ రూమ్స్, లెక్చర్ హాల్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ రూమ్, లైబ్రరీ, ల్యాబ్, హాస్టల్, మెస్, టాయిలెట్స్ లలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో తరగతులు కావాల్సిన అవసరమైన వసతి సౌకర్యం సమకూర్చాలని కలెక్టర్ సూచించారు. ఒకసారి కళాశాల తరగతులు ప్రారంభించిన తర్వాత మళ్లీ ఎలాంటి సమస్య ఉత్పన్నం కాకూడదని ఆయన తెలిపారు. తరగతులకు సరిపడా ఫర్నిచర్ వచ్చిందా? ఇంకా ఏమైనా



అవసరం ఉంటే సమకూర్చాలని, ప్రాక్టికల్స్ తరగతులను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. నర్సింగ్ కళాశాలకు కావల్సిన మొదటి బ్యాచుకు 2 రూములు, ల్యాబ్స్ పార్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు. కళాశాల



ఏ, బి, సి బ్లాకులలో అన్ని పనులు పూర్తి 10 రోజుల్లో అప్పగించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిజిఎంఐడిసి ఈఈ ప్రసాద్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మోహన్ లాల్, డిఈ రాజశేఖర్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుధా రాణి, వైస్ ప్రిన్సిపాల్ రాజమణి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**-ధాన్యం నిల్వ చేసేందుకు గోడౌన్ లను గుర్తించాలి**

**-రైస్ మిల్లుల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు**

**-ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**




మహబూబాబాద్ సూర్య జిల్లా ప్రతినిది,నవంవర్02,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు సూచించారు.మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు.జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని,కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ద ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డ రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళ్ళు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని



అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు 27 పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించామని, ముందుగా రైస్ మిల్లర్లు అండర్ టేకింగ్ సమర్పించి తర్వాత బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని సమాచారం అందించామని అన్నారు. ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డి సి ఓ వెంకటేశ్వర్లు, డి.ఎ.ఓ వసంత,డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, లీగల్ మెట్రాలజీ అధికారి విజయ్ కుమార్, ఆ.ర్.టి.ఓ భద్రు నాయక్ పాల్గొన్నారు.

# మీ సేవలు మాకు స్ఫూర్తిదాయకం

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



వరంగల్ క్రైమ్ నవంబర్ 2 సూర్య న్యూస్ : ఎన్నో త్యాగాలు, కష్టనష్టాలను అధిగమించి విజయవంతంగా విధులు నిర్వహించిన మీరూ నేటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకం అని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి సోమవారం పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులను కమిషనర్ ఘనంగా సత్కరించారు. కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ పదవీ విరమణ కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా పాల్గోని, పదవీవిరమణ పొందుతున్న ఆర్.ఎస్.ఐ అబ్దుల్ ఖయ్యుమ్, ఎస్. ఐ గణపతి, ఎ.ఎస్.ఐ లు సాంబయ్య, రుషేంద్రమని, నర్సింహులు, హెడ్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ లను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాతుడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పనిచేయడంమే కాకుండా క్లిష్టసమయాల్లో విధులు నిర్వహించి నేడు శాంతియుతమైన వాతరణం కల్పించడంలో వీరు ప్రధాన కారుకులని. ముఖ్యంగా పోలీసులు తమ విధుల్లో రాణించడం ప్రధాన కారణం వారి కుటుంబ సభ్యులని, కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారంతోనే పోలీసులకు అప్పగించిన పనుల్లో రాణిస్తున్నారని, తెలియజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డీసీపీ లు రవి, సంజీవ్, సురేష్కుమార్, ఏసీపీ ఆర్.ఐలు సతీష్, స్పర్జన్ రాజ్, శ్రీధర్, ఆర్.ఎస్.ఐ సాయి కిరణ్ తో పాటు పదవీవిరమణ పోందిన పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు

**జిల్లా కలెక్టర్ సత్య శారద**

**జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా**

**ఉల్లాస్ పథకం పురోగతిపై సమీక్ష**




వరంగల్ ప్రతినిధి నవంబర్2 మేజర్ న్యూస్(సూర్య): ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకం కింద వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుం టున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర పాఠశాల విద్య సంచాలకులు నరసింహారెడ్డి, రాష్ట్ర వయోజన విద్య సంచాలకులు ఉషారాణి తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉల్లాస్ పథకం కింద అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమ పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హనుమకొండ కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ నుండి హాజరై మాట్లాడుతూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ సిస్టం కింద వరంగల్ జిల్లాలో 19,808 మంది వయోజనులను అక్షరాసులుగా చేసే లక్ష్యం కాగా,సుమారు 1500 వయోజనులు ఇప్పటికే గుర్తించామని తెలిపారు.ప్రతి ఐదుగురి వయోజ నులకు ఒక వాలంటరీ చొప్పున వాలంటీర్ల ద్వారా వయోజనులను అక్షరాస్యులుగా చేయనున్నట్లు తెలిపారు.దీనికిగాను సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేసి ప్రతి పక్షం రోజులకు ఒకసారి సమీక్షించనున్నట్లు తెలిపారు. ప్రాథమిక అక్షరాస్యత,ఆర్థిక అక్షరాస్యత,డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ,కుటుంబ సంక్షేమం తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ఉల్లాస్ పథకం లక్ష్యమన్నారు.హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి గణేష్ మాట్లాడుతూ జిల్లాలో 19,250 నిరక్షరాశులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్, హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారులు జ్ఞానేశ్వర్,వాసంతి, వయోజన విద్య సంచాలకులు ధనరాజు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను
# వెంటనే ప్రారంభించాలి



### ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన గోడౌన్ లను గుర్తించాలి
### వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

భూపాలపల్లి రూరల్ నవంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని, ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్లను గుర్తించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని డా బి ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి ధాన్యం కొను గోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, డీసీవో వాలియా నాయక్, డిఆర్డీఓ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ చాలా ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న సమస్య రాకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. సన్నరకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ఇస్తున్న ట్లు తెలిపారు.జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం, సన్న రకం ధాన్యాలను విడి విడిగా భద్రపరచాలని అన్నారు.పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దు వద్ద పటిష్ఠ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# మటన్ షాపు నిర్వాహకునికి జరిమాన

### నిబంధనలకు విరుద్ధం గా మాంసం విక్రయానికి పెనాల్టీ




వరంగల్ ప్రతినిధి నవంబర్2 మేజర్ న్యూస్(సూర్య): బంధనలకు విరుద్ధం గా శనివారం రోజున మాంసం విక్రయించినందుకు గాను నర్శంపేట్ రోడ్ లో గల ఏ-1 మటన్ షాపు నిర్వాహకునికి జరిమానా విధించినట్లు బల్దియా ముఖ్య ఆరోగ్యధికారి డా.రాజారెడ్డి తెలిపారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు సానిటరీ సూపర్వైజర్ పి భాస్కర్ ఆధ్వర్యంలో నగర పరిధి లోని నర్సంపేట రోడ్ లో గల ఏ-1 మటన్ షాపు నిర్వాహకుడు నిబంధనలకు విరుద్ధంగా శనివారం రోజున మాంసం విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు అట్టి షాపును తనిఖీ చేసి మటన్ షాపు యజమానికి రూ .3000/-( మూడువేల రూపాయల) జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. మాంసం దుకాణదారులు విధి గా నిబంధనలు పాటించాలని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ చట్టం ప్రకారం అట్టి దుకాణాలను మూసివేసే అధికారం బల్దియా కు ఉందని తెలియజేశారు.

కావున దుకాణదా రులు కార్పొరేషన్ కు సహకరించాలని సి ఎం హెచ్ ఓ కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ పి భాస్కర్, సానిటరీ ఇన్స్పెక్టర్ గోల్కొండ శ్రీను,జవాన్లు నాగరాజు,సాంబయ్య పాల్గొన్నారు.



## కేదారేశ్వర వ్రతం (నోము) నిర్వహించిన మేయర్ దంపతులు

### క్యాంపు కార్యాలయం లో ప్రత్యేక పూజల నిర్వహణ

వరంగల్ ప్రతినిధి నవంబర్2 మేజర్ న్యూస్(సూర్య): కేదారేశ్వర వ్రతం(నోము)కు విశేష ప్రాముఖ్యత ఉందని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు.దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మేయర్ క్యాంపు కార్యాలయం లో నిర్వహించిన పూజ కార్యక్రమం లో మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నోమును సాక్షాత్తు పార్వతీదేవే నోచిందని, పరమేశ్వరుడి అనుగ్రహం పొందిందని పురాణోక్తి అని గౌతమ మహర్షి చెప్పిన విధి విధానాలను అనుసరించి పార్వతీ దేవి కేదారేశ్వర వ్రతాన్ని ఆశ్వీయుజ మాసంలో శుక్లపక్షంలో అష్టమినాడు మొదలుపెట్టి అమావాస్య వరకు ఆచరించినట్టుగా చెబుతారని గుర్తు చేశారు.ఈ వ్రతాన్ని స్త్రీలు చాలా వరకు దీపావళి అమావాస్య రోజున ఉపవాస దీక్షతో భక్తిశ్రద్ధలతో గౌరీ సమేత కేదారేశ్వరుడిని పూజించి,ఆది దంపతుల కృపను పొందుతుంటారని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు.

## మెరుగైన వైద్యసేవలు అందించాలి

### డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య



ఆత్మకూరు నవంబర్ 02,( సూర్య న్యూస్): ఆరోగ్య కేంద్రంనికి వివిధ రకాలుగా ఆరోగ్య సమస్యలతో వచ్చే వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హనుమకొండ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య అన్నారు శనివారం ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో రోగులకు సరిపడా మందులు ఉన్నాయని మెడికల్ ఆఫీసర్ స్పందన అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని ఓపి రోగుల సంఖ్య రిజిస్టర్ ని రికార్డులను పరిశీలించారు. ఉద్యోగుల పనితీరును మెరుగుపరచుకోవాలని ఆదేశించారు.ఆరోగ్య కేంద్రంలో పాముకాటు, కుక్క కాటు వ్యాక్సిన్లు సరిపడా అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే నీరుకుల్లా పెద్దాపూర్, అక్కంపేట గ్రామాల్లోని సబ్ సెంటర్ల పని తీరును ఆయన పరిశీలించారు విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన డాక్టర్ పుష్పలీల, డాక్టర్ నాగేశ్వరావు, సి హెచ్ ఓ, స్టాఫ్ నర్స్ హెల్త్ సూపర్వైజర్లు ల్యాబ్ టెక్నీషియన్ సిబ్బందిపాల్గొన్నారు.



# కులగణనపై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 02, మేజర్ న్యూస్(సూర్య): కులగణనపై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ విమర్శించారు. శనివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో కుల గణన సమీక్ష సమావేశం కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ మరియు డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి మరియు డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ లు పాల్గొన్నారు.భారతీయ సంస్కృతికి బలమైన సాంస్కృతిక పునాది అయిన కులం, చివరిసారిగా 1931 లో భారత జనాభా గణనలో చేర్చబడిందన్నారు.కుల గణన అంటే ఏమిటి? కుల గణన అనేది భారతదేశ జనాభాలో కులాల వారీగా విభజించడాన్ని చేర్చడమన్నారు. ఈ జనాభా వ్యాయామం నిర్దిష్ట ప్రాంతం లేదా దేశంలోని వివిధ కుల సమూహాల పంపిణీపై సమగ్ర డేటాను సేకరించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపట్టనున్నట్లు తెలిపారు. తెలంగాణలో నవంబర్ 6 నుంచి కులగణన ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఆ రోజు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆహ్వానించాలని రేవంత్ ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు. ఈ మేరకు గాంధీ భవన్లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.కులగణనతో బీసీల్లో పెనుమార్పులు రాబోతున్నాయని ఎమ్మెల్యే






డా. మురళీ నాయక్ అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ, హైకోర్టు ఉత్తర్వుల మేరకే కులగణన చేస్తున్నామని ఎమ్మెల్యే మురళీ నాయక్ పేర్కొన్నారు.

స్థానిక సంస్థలు, ఇతర రంగాల రిజర్వేషన్లపై ఆలోచన చేస్తున్నామని, డిసెంబర్ లో సర్వే నివేదికను ప్రభుత్వం ముందు ఉంచుతామని ఎమ్మెల్యే మురళీ నాయక్ తెలిపారు.నవంబర్ 6 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా కులగణన జరగనుంది. ఇందుకోసం 75 ప్రశ్నలను సిద్ధం చేశారు. కుటుంబసభ్యుల పేర్లు, మతం, కులం, వయసు, మాతృభాష, మొబైల్, రేషన్ కార్డు నంబర్, విద్య, ఉద్యోగం, వృత్తి, ఆదాయం, భూములు, ఇల్లు, రిజర్వేషన్ ప్రయోజనాలు, వలసలు, ఐదేళ్ల నుంచి తీసుకున్న లోన్ల గురించి ఇన్ఫర్మేషన్ అడుగుతారు. ఎలాంటి ఫొటోలు, డాక్యుమెంట్లు తీసుకోరు. సర్వే టైంలో కుటుంబ యజమాని ఒకరు ఉంటే సరిపోతుందని ఎమ్మెల్యే మురళీ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, వార్డ్ కౌన్సిలర్, మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కుటుంబ సర్వే పై విస్తృత ప్రచారం చేయాలి

### జిల్లా కలెక్టర్ల తో డా. బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్

వరంగల్ ప్రతినిధి నవంబర్2 మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే పై శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్లానింగ్ సందీప్ కుమార్ సుల్తానియా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ నవంబర్ 6 నుండి ఇండ్ల జాబితా,నవంబర్ 9 నుండి సమగ్ర కుటుంబ సర్వే షెడ్యూల్ పూరించుటకు నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎన్యుమారెటర్లుగా సుపర్వైజర్లు, ప్రైమరీ గ్రేడ్ ఉపాధ్యాయులను మరియు హెడ్మాస్టర్లు గుర్తించి నియామక ఉత్తర్వులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.ఈ సర్వపై ప్రజలకు అవగాహన కల్పించడానికి




ఇంటింటి జాబితా సర్వే ప్రక్రియ గురించి ప్రజలకు ముందుగానే తెలియచేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 6 నుంచి జిల్లాలు, మున్సిపాలిటీ వారీగా సర్వే ప్రారంభించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు.ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్ళుటకు విస్తృత ప్రచారం కల్పించుటకు మీడియాను భాగస్వామ్యం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ,జెడ్పి సీఈవో జిల్లా నోడల అధికారి రామ్ రెడ్డి, సిపిఓ గోవింద రాజన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## బీసీ కమిషన్ చైర్మన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ , పాలక వర్గ సభ్యులు



పరకాల, నవంబర్ 02, సూర్య న్యూస్ : బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ ను శనివారం పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ ఆధ్వర్యంలో పాలక వర్గ సభ్యులు కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, అంబేద్కర్ జ్ఞాపికను అందచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం గౌడ్, మార్క ఉమా రఘుపతి గౌడ్, ఏకు రాజు, పంచగిరి జయమ్మ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## కేజీకెఎస్ ఆధ్వర్యంలో బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతి



గణపురం నవంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య:కల్లు గీత కార్మిక సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ అధ్యక్షుడు బత్తిని శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో బిసి కమీషన్ చైర్మన్ కు పది సమస్యలపై శనివారం వినతిపత్రం అందజేశారు.సమగ్ర కుల గణన తోపాటు, స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు 42 శాతం. అమలు, చేయాలని , చేతి వృత్తిదారులకు ఉపాధి మెరుగుపరచాలని వినతిలో పేర్కొన్నారు.జీవో 560 ప్రకారం తాటి ఈత చెట్ల పెంపకానికి ప్రతి కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘానికి (సొసైటీ ) ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలని. ప్రభుత్వ భూమి లేనట్లయితే భూమిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని. దశలవారీగా మధ్య నిషేధం అమలు చేయాలని. బెల్ట్ షాపులు తక్షణమే నిరోధించాలని వినతిలో పేర్కొన్నారు.

### కార్తీక దీపోత్సవంతో పాల్గొనే భక్తులకు రెండు మట్టి ప్రమిదలు, నూనె, వత్తులు ఉచితంగా అందిస్తాం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 02: సామూహిక కార్తీక దిపోత్సవంలో పాల్గొనే భక్తులకు రెండు మట్టి ప్రమిదలు, నూనె, వత్తులు ఉచితంగా అందించనున్నట్లు దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.కార్తీక మాసంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరివేసేలా దేవాదాయ శాఖ నేటి నుండి సామూహిక కార్తీక మాస దీపోత్సవ వేడుకలు వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 2 నుండి డిసెంబర్ 01 వరకు వేడుకలను నిర్వహించ నున్నట్లు చెప్పారు. దేవాదాయ శాఖ పరిధిలోని అన్ని దేవాలయాల్లో కార్తీక మాస దీపోత్సవ వేడుకలను కన్నుల పండువగా నిర్వహించేలా కార్యనిర్వహణాధికారులు, అసిస్టెంట్ కమిషనర్లకు మంత్రి సురేఖ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు అన్ని దేవాలయాల్లో కార్తీక దీపోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. కార్తీక మాస దీపోత్సవ వేడుకలకు హాజరయ్యే మహిళా భక్తులకు ఉచితంగా పసుపు, కుంకుమ అందిస్తారని, ప్రధాన దేవాలయాల్లో మహిళా భక్తులకు బ్లౌజ్ పీస్ లు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ప్రతి రోజు సాయంత్రం సామూహిక దీపోత్సవ సమయంలోప్రత్యేక ప్రసాద పంపిణీ, సంబంధిత దేవాలయానికి చెందిన నిధులు, దాతల సహకారం ద్వారా ఇతర కార్యక్రమాల నిర్వహణ, ప్రతి రోజు సాయంత్రం స్థానిక కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాణ నిర్వహణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## రోడ్డుపై గుంతను పూడ్చిన తాజా మాజీ వార్డ్ మెంబర్



జఫర్ గడ్, నవంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు కు గత కొన్ని రోజులుగా పెద్ద గుంత ఏర్పడి ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నది గమనించి తాజా మాజీ వార్డు మెంబర్ మాత్రాశి రమేష్ బాబు ముందుకు వచ్చి రెండు సిమెంట్ బస్తాలు, కంకర ఇసుక గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో పూడ్పించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరరావు, కారోబార్ వివేక్ సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు జ్యోతి రజిత యాకయ్య పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాల్లో స్థితిగతులను

# ప్రభుత్వానికి నివేదిస్తాం

**బీసీ కమిషన్ చైర్మన్ జీ. నిరంజన్**

**బిసి కమిషన్ సభ్యులతో కలిసి బాలికల వసతి గృహ తనిఖీ**

**హాస్టల్లో వసతుల కల్పన పై కలెక్టర్ ను అభినందించిన ఛైర్మెన్**

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 02: రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్లో స్థితి గతులను ప్రభుత్వానికి నివేదిస్తామని బీసీ కమిషన్ చైర్మన్ జీ.నిరంజన్ అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా పరిధి బాల సముద్రం లోగల బీసీ బాలికల వసతి గృహాన్ని కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు లు క్షేత్ర స్థాయి లో తనిఖీ చేసి విద్యార్థినులతో మాట్లాడి అందిస్తున్న సౌకర్యాలను గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వెనుకబడిన తరగతుల వారి ఆర్థిక స్థితిగతులను అధ్యాయనం చేయడం కోసం కలెక్టరేట్ లో చేపట్టిన అభిప్రాయ సేకరణలో వసతి గృహాల్లో అందిస్తున్న వసతులపై అనేకమంది అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆకస్మికంగా హాస్టల్ ను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. బీసీల ఆర్థిక సామాజిక





స్థితిగతులను అధ్యయనం చేయడం కోసం ప్రభుత్వం ఈనెల 6 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర సర్వే నిర్వహించడం జరుగుతుందని విద్యార్థినులు ఇట్టి సర్వేపై వారి తల్లిదండ్రులలో అవగాహన కల్పించి వారు ఎక్కడ విద్యను అభ్యసిస్తున్నారు వంటి అంశాల పూర్తి సమాచారాన్ని నమోదు చేసేలా తల్లిదండ్రులకు తెలియజేయాలని తెలిపారు. ప్రభుత్వం హాస్టల్లో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లుగా ఎదగాలని చైర్మన్ ఆశాభావం వ్యక్తం చేశారు. సంక్షేమ వసతి గృహంలోని వంటశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన క్రమం లో ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహంలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి విద్యార్థినుల సౌకర్యార్థం మరుగుదొడ్లు నిర్మించాలని వసతి గృహ సంక్షేమ అధికారి కి ఆదేశాలు జారీ చేయగా చైర్మన్ సభ్యులు కలెక్టర్ ను ప్రత్యేకం గా అభినందించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య , ప్రత్యేక అధికారి సతీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హన్మకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్ ,జిల్లా సంక్షేమ అధికారి రాంరెడ్డి, వరంగల్ ఆర్డీవో శ్రీపాల్ రెడ్డి వసతి గృహ సంక్షేమ అధికారి రజిత తదితరులు పాల్గొన్నారు.

# కురిసిన వర్షం.. తడిసిన వరి ధాన్యం



రాయపర్తి నవంబర్ 2 (మేజర్ న్యూస్ సూర్య): ఎన్నో కష్టాలు నష్టాలను ఎదుర్కొని ఎండనక వాననక కాయ కష్టం చేసి ఖరీఫ్ లో పండించిన వారి ధాన్యాన్ని అమ్ముకొని మరల యాసంగి పంటలకు కు సిద్ధమవ్వాలని కలలు కంటున్న రైతన్నలకు వర్ణదేవుడు తీవ్ర ఆటంకాలను సృష్టిస్తున్నాడు శుక్రవారం రాత్రి నుండి శనివారం ఉదయం వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన అకాల వర్షానికి మండలంలోని అన్ని గ్రామాలలో కొనుగోలు కేంద్రాలలో ఆరబోసు కున్న ధాన్యం తడిసి ముద్దయింది ఇప్పటివరకు కూడా ఏ ఒక్క గ్రామంలో కాంటాలు పెట్టకపోవడంతో రైతన్నలు వరి ధాన్యాన్ని ఆరబోసుకోవడానికి స్థలం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వీటికి తోడు అకాల వర్షాలకు ఆరబోసుకొని తేమ శాతం వచ్చిన వరి ధాన్యం తడిసి ముద్దబడంతో ఆ ధాన్యాన్ని మరల ఎలా ఆరబోయాలని రైతన్నలు తలలు పట్టుకుంటున్నారు కాంటాలు అయ్యుంటే కళ్ళలలో రైతులకు ఇబ్బందులు తప్పేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు త్వరగా కాంటాలు మొదలుపెట్టి వరి ధాన్యాన్ని కల్లాల నుండి రైస్ మిల్లులకు తరలించాలని ప్రభుత్వానికి రైతన్నలు విజ్ఞప్తి చేస్తున్నారు.



## సిపిఎం మహాసభలో ప్రభుత్వం ఇచ్చిన

# ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

### హామీలను విస్మరించి ప్రజలపై సవితి తల్లి ప్రేమను కనబరుస్తున్న కాంగ్రెస్ పార్టీ

### హామీల అమలకు కార్యాచరణతో ముందుకు సాగుదాం

### సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీనివాస్



నర్సింహులపేట నవంబర్ 2 సూర్య మేజర్ న్యూస్: మండల కేంద్రంలో సిపిఎం మహాసభలో ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి, హామీలను విస్మరించి ప్రజలపై చవతి తల్లి ప్రేమను కనబరుస్తున్న కాంగ్రెస్ పార్టీ, హామీల అమలు కోసం కార్యాచరణతో ముందుకు సాగుదాం, సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీనివాస్. శనివారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో సిపిఎం పార్టీ మహాసభను నిర్వహించారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ అమరుల త్యాగాలు మరువలేనివని, ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల అమలు కోసం కార్యాచరణతో ముందుకు సాగుదాం అని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. చిన్నగూడూరు ,దంతాలపల్లి,నర్సింహులపేట మూడు మండలాలకు సంబంధించిన




సిపిఎం ఏడవ మహాసభలు ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్,సిఐటియు మండల అధ్యక్షుడు హుస్మాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ రైతు సంఘం నాయకుడు ఎనగండ్ల సోమిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సాదుల శ్రీనివాస్ మాట్లాడారు.మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమంగా సంపాదించిన నల్లధనాన్ని వెలికి తీస్తామని చెప్పి మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ అన్నిటినీ మరిచిపోయిందన్నారు.పేదల నెత్తిన పెను భారాన్ని మోపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నెలరోజులు లోపే 6 గ్యారంటీలో అమలు చేస్తామని హామీ ఇచ్చి ప్రజలు మోసం చేసిందన్నారు వానకాలం సీజన్ అయిపోయి యాసంగి సీజన్ మొదలైన నేటికి రైతుబంధు అందకపోవడం సిగ్గుచేటు అని అన్నారు రైతు రుణమాఫీ లక్ష రూపాయలు తులం బంగారం అన్ని నీటి మూటలుగానే మిగులుతున్నాయని దుయ్యబట్టారు హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచడానికి ప్రతి ఒక్కరు ముందస్తు కార్యాచరణలతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు అల్వాల వీరన్న,కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ వీరన్న,కొమ్మినేని రాజేశ్వర్,రైతు కూలీ సంఘం నాయకులు సోమిరెడ్డి,సిఐటియు మండల అధ్యక్షుడు ఉస్మాన్ కెవిపిఎస్ జిల్లా నాయకులు మందుల యాకుబ్,కురంది సురేష్, స్వామి పరుశురాములు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## గ్రామాలలో అంటరానితనాన్ని అరికడదాం

### వెల్లంపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

### హాజరైన తహసిల్దార్ ఏ.వి.భాస్కర్



పరకాల రూరల్ నవంబర్ 2 మేజర్ న్యూస్: గ్రామాలలో అంటరానితనం అరికట్టేందుకు గ్రామ పెద్దలు అందరూ ఏకం కావాలని కుల వివక్ష లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలని కుల బహిష్కరణ లాంటి వివక్షకు జీవం పోయకూడదని పరకాల తహసిల్దార్ ఏవి భాస్కర్ అన్నారు. శనివారం పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ ఏవి భాస్కర్.మండల విద్యాశాఖ అధికారి రమాదేవి.హాజరయ్యారు. గ్రామంలోని కుల పెద్దలతో ముచ్చటిస్తూ కుల వివక్షత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పరకాల రెవిన్యూ ఇన్స్పెక్టర్ దామోదర్. కుల వివక్ష పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మంద సంపత్ , పరకాల పట్టణ అధ్యక్షులు దోర్నాల కుమార్. పరకాల మండల అధ్యక్షులు అంబాల రవీందర్. మరియు గ్రామస్తులు కుల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---



### టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి కె

## మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

### పిఆర్‌టియుటిఎస్ మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణ చందర్

నర్సింహుల పేట నవంబర్ 2 సూర్య మేజర్ న్యూస్. మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని మోడల్ స్కూల్, కేజీబీవీ,జిల్లా పరిషత్ నర్సింహులపేట, పెద్ద నాగారం పాఠశాలలో టీచర్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ మాట్లాడుతూ యువకుడు విద్యారంగ సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న పి ఆర్ టి యు టీఎస్ అభ్యర్థి శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి గారిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలనిఆయన అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పిఆర్ టియు టీఎస్ ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ, రాష్ట్ర బాధ్యులు కే ఎల్లారెడ్డి గారు, వెన్నం వెంకట్ రెడ్డి గారు, శ్రీనివాస్ రెడ్డి గారు, నరేందర్ గారు, గౌస్ గారు, సుజాత గారు, తదితరులు పాల్గొన్నారు.

---

## మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

### 5న జరిగే నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలి

### బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 02, మేజర్ న్యూస్ సూర్య: ఆటో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరగబోయే మహాధర్నా వాల్ పోస్టర్లను మాజీ చిఫ్ విప్, బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆవిష్కరించారు.శనివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ....ఉచిత బస్సు ప్రయాణానికి తాము వ్యతిరేకం కాదని, అయితే రాష్ట్రంలో ఉన్న ఆటో కార్మికుల జీవితాలు ఛిద్రం అయ్యాయని అన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పధం తో ఆటో కార్మికులను ఆదుకోవాలని కోరారు.ఆటో కార్మికులకు నెలకు రూ 12 వేల భృతి ఇవ్వాలి డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల కోసం కార్మిక బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు సాయంగా రూ 25 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు.ఈ నెల 5 న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్, ఆటో యూనియన్ నాయకులు సంజీవ, బాబు, జయరాం, స్వామి, కుమారస్వామి, శ్రీధర్ రెడ్డి, వెంకన్న, రమేష్, దేవేందర్, సాయిలు, శివ, తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి



## సామాజిక సమానత్వం,సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

గీసుగొండ నవంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసు కెళ్లాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ లోని డిసిసి భవన్ లో ఏఐసీసీ ఆదేశానుసారం టిపిసిసి పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి రాజకీయ కులగ నన సర్వేపై అవగాహన పై సమావేశం ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఎమ్మెల్యేలు నాయని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు,మహిళానాయకురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కుల గణన కార్యక్రమం ద్వారా సామాజిక సమాన త్వం, సంక్షేమం,అభివృద్ధి సాధించేందుకు ఉద్దేశించిన అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.కుల గణన సర్వే కార్యక్ర మాన్ని ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయడం, వివిధ వర్గాల ప్రజలను భాగస్వాములుగా చేస్తున్నామని,నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, పట్టణం వద్ద నాయకులతో, కార్యకర్తలతో సదస్సులు నిర్వహిస్తామన్నారు.ప్రతి వర్గానికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని,ప్రతి దశలో పర్యవేక్షణ, తనిఖీల ద్వారా కుల ఘణన లక్ష్యాలకు అనుగుణంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండేటి కొమురారెడ్డి,దూపాకి సంతోష్ ,దాసారపు సారయ్య,వల్లెం సుధాకర్,డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## హలో కమలాపూర్ చలో మిర్యాలగూడ

- బీసీ గర్జన బహిరంగ సభ విజయవంతం చేయాలి
- బీసీల ఐక్యతతో అగ్రవర్ణాల కులాల్లో వణుకు పుట్టాలి
- మన ఐక్యతే మనకు బలం
- తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షుడు కోవరాజు సాగర్



కమలాపూర్ నవంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య : నవంబర్ 3 న మిర్యాలగూడలో జరగబోయే బీసీల గర్జన బహిరంగ సభలో బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని 'హలో కమలాపూర్ చలో మిర్యాలగూడ' అంటూ తీన్మార్ మల్లన్న టీ మండల అధ్యక్షుడు కోవరాజు సాగర్ బీసీ కులాలకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ బిడ్డలు ప్రభుత్వ ఉద్యోగాల్లోకి రావాలంటే 42 శాతం రిజర్వేషన్ల కోసం మనమెంతో మనకంత అనే నినాదంతో పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ సమాజాన్ని మేల్కొల్పడానికే ఈ బీసీ గర్జన సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈడబ్ల్యూఎస్ విధానాన్ని ఎండగట్టడానికి బీసీలు ఐక్యతతో పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ గర్జన బహిరంగ సభతో అగ్రవర్ణాల గుండెల్లో వణుకు పుట్టాలన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో కొమురం భీమ్ ధైర్యంతో జ్యోతిరావు పూలే ఆశ యాలతో బీసీ లు ముందుకు రావాలన్నారు. బీసీల ఐక్యతను చాటడానికి మిర్యాలగూడ సభకు అధిక సంఖ్యలో బీసీలు హాజరవ్వాలన్నారు.

### జిల్లా రవాణా శాఖ అధికారిగా

## బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 2 (మేజర్ న్యూస్): జిల్లా రవాణా శాఖ అధికారిగా బరగాడి శ్రీనివాస్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన మహమ్మద్ సిరాజ్ ఉర్ రహమాన్ పదవీ విరమణ చేయగా నూతన జిల్లా రవాణా శాఖ అధికారిగా శ్రీనివాస్ శుక్రవారం శనివారం బాధ్యతలు స్వీకరించారు. కాగా గతంలో ఇక్కడపని చేసిన అనుభవం ఉన్న శ్రీనివాస్ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తారని ముద్ర పడింది.

## మిషన్ భగీరథ గేట్ వాల్వును కట్ చేసిన గుర్తుతెలియని వ్యక్తులు...!

### పాపయ్య పేటలో చోటు చేసుకున్న సంఘటన



చెన్నారావుపేట నవంబర్ 2 (సూర్య మేజర్ న్యూస్): గుర్తు తెలియని వ్యక్తులు మిషన్ భగీరథ గేట్ వాల్వును కట్ చేసిన సంఘటన మండలంలోని పాపయ్యపేట గ్రామంలో శనివారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల కథనం ప్రకారం... పాపయ్యపేట గ్రామంలో గ్రామ పంచాయతీ దగ్గర ఓవర్ హెడ్ ట్యాంకు సమీపంలో ఉన్న మిషన్ భగీరథ గేట్ వాల్వును గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి కట్ చేశారు. దీంతో మిషన్ భగీరథ నీళ్లు ఓవర్ హెడ్ ట్యాంకుకు ఎక్కకుండా నిలిచిపోయాయి. ఓవర్ హెడ్ ట్యాంకుకు మిషన్ భగీరథ నీళ్లు ఎక్కకుండా గేటు వాల్వు కట్ చేయడంతో తాగునీటికి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఎదురవుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గేట్ వాల్వును కట్ చేసిన గుర్తు తెలియని వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాక నూతన గేట్ వాల్వును ఏర్పాటు చేసి ఓవర్ హెడ్ ట్యాంకుకు తాగునీటిని ఎక్కించి నల్లాల ద్వారా త్రాగునీరు సరఫరా అయ్యే విధంగా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు




చిట్యాల, నవంబర్ 2 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని మోడల్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఇన్చార్జి ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో అండర్ -17 బాల బాలికలకు నిర్వహించిన బాలుర కబడ్డీ విభాగంలో నాగబెల్లి సిద్ధూ, సాఫ్ట్ బాల్ బాలికల విభాగంలో బొల్లావేణి అనూష ఎంపికైనట్లు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వాసాల వెంకటేశ్వర్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు పాఠశాల కళాశాల అధ్యాపకులు ధనలక్ష్మి, సమీరా, ఆయేషా, శివప్రసాద్ రాజు, పి ఈ టి, జంగ పెల్లి సమ్మయ్య, ఎండి కలీం పాషా, శ్రీకాంత్, రామస్వామి, చెబిరుద్దీన్ రాజు, సాగర్ పిల్లలని అభినందించారు.

## కేటిఆర్ సేన మండల సోషల్ మీడియా అధ్యక్షునిగా రమేష్



రేగొండ, నవంబర్02(మేజర్ న్యూస్ సూర్య): కేటిఆర్ సేన గోరు కొత్తపల్లి మండల సోషల్ మీడి యా అధ్యక్షునిగా రమేష్ ఎంపిక య్యారు. శనివారం కేటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహ ర్ ఆదేశాలతో జిల్లా కేటీఆర్ సేన అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి అధ్వర్యంలో, నియోజ కవర్గ అధ్య క్షులు పిన్నింటి మణిదీప్ రావు, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు కూకట్ల దేవేందర్ పటేల్, జన్నె శ్రీకాంత్ అధ్యక్షతన కేటీఆర్ సేన కొత్తపల్లిగోరి మండల సోషల్ మీడియా అధ్యక్షులుగా కాడపాక రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాడవేని దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేతో ప్రాథమిక విద్య నిర్వీర్యం

### జీ.టీ.ఏ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్

వరంగల్ నవంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య): ఈనెల 6 నుంచి నిర్వహించనున్న కులగనన సర్వేలో ప్రాథమిక విద్య ఉపాధ్యాయులను సర్వేకు ఉపయోగించడం పట్ల జిటిఏ పక్షాన వ్యతిరేకిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వీరాచారి ఒక ప్రకటనలో తెలిపారు.మూడు వారాలపాటు జరగనున్న ఈ సర్వేలో ప్రాథమిక ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొనడం పట్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, ప్రాథమిక విద్య నిర్వీర్యం అవుతుందని అన్నారు.ఈ అంశం పై ప్రభుత్వం పునరాలోచించాలని ఆయన పేర్కొన్నారు.

## అంతర్జాతీయ కరాటే పోటీలకు వర్ధిని సేన శాస్త్రాల ఎంపిక

### హర్షం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు గ్రామస్తులు



టేకుమట్ల నవంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లి గ్రామా నికి చెందిన వర్ధిని సేన శాస్త్రాల అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు గ్రామస్తులుశనివారం హర్షం వ్యక్తం చేస్తున్నారు. టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామం కు చెందిన శాస్త్రాల సరిత తిరుపతి దంపతుల కూతురు వర్ధిని సేన శాస్త్రాల ఈనెల గోవాలో జరిగే అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపికయ్యారు వీరి కుటుంబ వృత్తి రీత్యా జయశంకర్ భూపాలపల్లి లో నివాసము ఉంటూ ఓ ప్రైవేట్ స్కూల్ హన్మకొండ లో 9వ తరగతి చదువుతూ కరాటే పోటీలో రాణిస్తూ మంచిర్యాల ,ఖమ్మం, కరీంనగర్ ,వరంగల్ ,లో నిర్వహించిన కరాటే పోటీల్లో కర్ర సాములో ఇప్పటికే ఎన్నో పథకాలు సాధించి ఈ నెల 7 నుంచి10 వరకు జరిగే 24వ ఫస్కాఅంతర్జాతీయ కరాటే పోటీల్లో 33 దేశాలు పాల్గొంటున్న ఈ అంతర్జాతీయ కరాటే పోటీలకు 14 సంవత్సరాల విభాగం లో వర్ధిని సేన శాస్త్రాల ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు ఆనందిస్తూ దేశం కోసం పేరు తీసుకురావాలని కోరుకుంటూ గ్రామస్తులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చనిపోయిన పెద్దలను స్మరించుకోవాలి

### పునీత రాయప్ప చర్చి ఫాదర్ తుమ్మ యాగారెడ్డి

### ఘనంగా ఆత్మల పండుగ వేడుకలు



చెన్నారావుపేట నవంబర్ 2 (సూర్య మేజర్ న్యూస్): చనిపోయిన పెద్దలను స్మరించుకోవాలని తిమ్మరాయిని పహాడ్ పునిత రాయప్ప చర్చి ఫాదర్ తుమ్మ యాగారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తిమ్మరాయిని పహాడ్, చెన్నారావుపేట,ఖాదర్ పేట, సూర్యపేట తండా, క్రీస్తునగర్, నెంబర్ వన్ కాలనీ, లింగగిరి, తదితర గ్రామాలలో ఆత్మల (సమాధుల) పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సమాధులను పూలమాలలు, పువ్వులతో ప్రత్యేకంగా అలంకరించి క్యాండిల్స్ వెలిగించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించి చనిపోయిన పెద్దలను సమాధుల వద్ద స్మరించుకున్నారు. అనంతరం ఫాదర్ తుమ్మ యాగారెడ్డి, పాస్టెట్ చైర్మన్ రెవ



ఇ సహోదర్ లు ఆత్మల శాంతి కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 2న మృతి చెందిన పెద్దలను జ్ఞాపకం చేసుకోవడం మంచిదన్నారు. అలాగే ఏసుక్రీస్తు అనుసరించిన మార్గాన పయణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్లు ఏటుకూరి థామస్ కిరణ్, నాగోతు మరియ జోసఫ్, ఎటుకూరి మైకేల్, బాసాని ప్రకాష్, విజయ భాస్కర్, పుట్టి తంబి, కొండవీటి తంబి జోసఫ్, గుడి పెద్దలు కొండవీటి ప్రదీప్ కుమార్, నాగోతు గోవయ్య, పుట్టి భాస్కర్, శౌరి రాజు, నరిశెట్టి రాజు, కస్పరాజు, బెల్లంకొండ బాలస్వామి, యదనపల్లి జయరాజు, నాగోతు జోసఫ్, పూదోట సుందర్ రాజు, ఏటుకూరి దేవదానయ్య,



రెడ్డిమాసి కిషోర్, మద్దినేని జాన్ కిస్టఫర్, ఏటుకూరి జయరాజు, పూదోట శౌరి రాజు, పుట్టి సందీప్ కుమార్, పూదోట నవీన్, సునీల్, మల్లవరపు సునీల్, కొండవీటి కౌశిక్, అంకిత్, రజిని, స్వర్ణ మేరీ, అంతు మేరీ, శోభారాణి, జయమ్మ, వరంగల్ గ్రూప్ సెక్రటరీ ఆకుల అశోక్, గోపు శ్రీనివాస్ రెడ్డి, గట్ల రవీందర్, గట్ల హనోక్, సెంకేశి రంజిత్, సూర కార్తీక్, రమేష్, అంజలి, సుభాషిని, మంజుల, మహిళలు, పాల్గొన్నారు.



# మండల మహాసభను జయప్రదం చేయండి



### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు

జఫర్ గడ్, నవంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య: సిపిఎం పార్టీ ఎనిమిదవ మండల మహాసభను కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి మండల మహాసభను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు రాపర్తి రాజు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ 8వ మండల మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన మండల కేంద్రంలోని గీతాంజలి పాఠశాలలో 8వ మండల సభ జరపడం జరుగుతుందన్నారు. 8వ మండల మహాసభలో గత మూడు సంవత్సరాల జరిగిన కార్యక్రమాలను రివ్యూ చేయడంతో పాటు, భవిష్యత్తులో జరగబోయే కార్యక్రమాలపై చర్చ జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి కార్యకర్తలు నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శిరాపర్తి సోమయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట సుధాకర్ , మండల నాయకులు వడ్లకొండ సుధాకర్, నక్క యాకయ్య, నల్లతీగల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో మరోచోట చోరీకి యత్నం

### తాళాలను కోసి లోపలికి వెళ్లే ప్రయత్నం

### దొంగల తనాలపై పోలీసుల విచారణ ప్రారంభం

### అనుమానితుల వేలిముద్రలు సేకరించిన పోలీసులు



గణపురం నవంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలో మరోచోట చోరీకి విఫల యత్నం చేశారు. గురువారం రాత్రి మండల్ రోడ్డులో రెండు ఇల్లలో చోరీ జరిగిన విషయం తెలిసిందే. కాగా మండల కేంద్రంలోని గుడివాడ సమీపంలో షేక్ షాబుద్దీన్ బ్రతుకుతెరువు కోసం ఆంధ్రప్రదేశ్ కు కుటుంబ సమేతంగా వెళ్లగా తాళాలు వేసి ఉన్న అతని ఇంటిలో దొంగలు చొరబడే ప్రయత్నం చేశారు. మొదట ప్రధాన ద్వారం తాళాన్ని బ్లేడ్ తో కోసి లోపలికి వెళ్లి మరో గది తాళం పగలగొట్టే ప్రయత్నం చేశారు ఆ తాళం రాకపోవడంతో దొంగలు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది ఇదిలా ఉండగా గురువారం జరిగిన దొంగతనాల రోజే



ఈ ఇంటిని కూడా దొంగలు లక్ష్యంగా చేసుకొని ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. లోపలి గది తాళం రాకపోవడం వల్లే వెనుదిరిగినట్లు భావిస్తున్నారు. దొంగతనాలపై ఇప్పటికే పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తూ సుమారు 40 మందికి పైగా అనుమానితుల వేలిముద్రలు సేకరించినట్లు సమాచారం. ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలు జరుగుతుండడంతో స్థానికులే ఈ దొంగతనాలకు పాల్పడి ఉంటారని అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

# వెల్డింగ్ చేస్తుండగా డీసీఎంకు మంటలు

దగ్ధమైన పూజా సామాగ్రి

ఎదురుగా పెట్రోల్ బంక్

తప్పిన పెను ప్రమాదం

ఆలస్యంగా వచ్చిన ఫైర్ ఇంజన్

అప్రమత్తం చేసిన గీసుగొండ పోలీసులు

గీసుగొండ నవంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య): యూపీ రాష్ట్రం నుండి పూజా సామగ్రితో బెంగుళూరుకు వెళ్తున్న డీసీఎం వాహనం వెల్డింగ్ షాప్ వద్ద వాహనానికి వెల్డింగ్ చేస్తున్న సందర్భంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.దీంతో డిసిఎం వాహనం తోపాటు అందులో ఉన్న పూజ సామగ్రి దగ్ధం అయినట్లు డీసీఎం డ్రైవర్ హరీష్ శంకర్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం డీసీఎం వాహనం యూపీ రాష్ట్రం నుండి పూజా(అగరుబత్తి)సామగ్రి, బారుదాన్ తో వస్తుందని మొదటగా కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో బారుదాన్ అన్ లోడ్ చేసి మరల పూజా సామాగ్రితో బెంగుళూరు వెళ్ళాలని,ఇదే సమయంలో డీసీఎంకు వెల్డింగ్ పని చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా మంటలు చిరరేగి డీసీఎం వ్యాన్ తో పాటు పూజా సామాగ్రి కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు.గీసుగొండ ఎస్.ఐ కె.కుమార్ పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని అప్రమత్తం చేశారు.సమచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి



ఆలస్యంగా చేరుకుని ఎట్టకేలకు మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.కాగా డీసీఎం వాహనం దగ్దమవుతున్న పక్కనే ట్రాన్స్ ఫార్మర్ ఉండటంతో పాటు ఎదురుగా పెట్రోల్ బంక్ ఉండటం,మంటలు డిజిల్ ట్యాంక్ వద్దకు వ్యాపించడంతో అందరు భయభ్రాంతులకు గురయ్యారు.





# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేయించడం ఒక చారిత్రాత్మకం

దేశ చరిత్రకే కుల గణన ఒక ఆదర్శం

విస్తృత స్థాయి సమావేశానికి బయలుదేరిన

కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు

పరకాల రూరల్ నవంబర్ 2 మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ, టిపిసిసి పిలుపుమేరకు పరకాల నియోజకవర్గం , పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర సామాజిక, ఆర్థిక, విద్యా ఉపాధి, రాజకీయ మరియు కులగణ సర్వేపై అవగాహన మరియు విస్తృతస్థాయి సమావేశం జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు నియోజకవర్గాల శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం ఒక చరిత్రత్మక నిర్ణయం పరకాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అన్నారు దీని ద్వారా అన్ని కుల సంఘాల ఆధారంగా కుటుంబ సర్వే చేయడం మంచి నిర్ణయమని దీని ద్వారా బడుగు, బలహీన వర్గాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఓబీసీ వంటి అందరికీ సమన్యాయం జరిగేలా ఉండాలనే ఉద్దేశంతో ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దాసరి బిక్షపతి, మాజీ ఎంపిటిసి పర్నెం మల్లారెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షులుబొమ్మకంటి చంద్రమౌళి, మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి, పూరెల్ల సూర్యం,కే. రాజయ్య,మడికొండ సంపత్, మహమ్మద్ షఫీ, మహమ్మద్ షబ్బీర్, మహమ్మద్ అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.



## మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి



కేసముద్రం,నవంబర్ 2, మేజర్ న్యూస్ (సూర్య): మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయులను కోరారు. ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా కేసముద్రం మండలంలోని కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలను ఆయన సందర్శించారు.ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి ఓటరుగా ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని కోరారు.ఏ ఉపాధ్యాయ సంఘం అయితే ఉపాధ్యాయుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ సమస్యల సాధనలో ముందుంటుందో ఆ ఉపాధ్యాయ సంఘం అభ్యర్థిని ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరినారు. ఉపాధ్యాయ సమస్యలే ఎజెండాగా పిఆర్టియు గత శతాబ్ద కాలంగా ఉపాధ్యాయుల కోసం పనిచేస్తూ వస్తున్నదనీ, మీరందరూ గుర్తించి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి పింగిలి శ్రీపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయ సమస్యలు అయినా 010 సాధించుటలో 2020 పిఆర్సీ 30 శాతం ఫిట్మెంటుతో ఇప్పించుటలో మహిళా ఉపాధ్యాయులకు అదనపు 5 సీఎల్ మంజూరు చేయించుటలో ఇలా చెప్పుకుంటూ వెళితే అనేక సమస్యలు సాధించిన సంఘం పిఆర్టియు మాత్రమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపాల శ్రీధర్, బీరం జనార్దన్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు రాపోలు యాకయ్య, వీరభద్రయ్య, బండారి నరేందర్, సురేష్ నాయుడు, కోట కనకయ్య, పత్తి వీరస్వామి, మండల బాధ్యులు హరికృష్ణ, శంకర్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హరి హర క్షేత్రం ఆలయం ఎనిమిదవ వార్షికోత్సవం వేడుకలు



తొర్రూర్ నవంబర్ 2 డివిజన్ మేజర్ న్యూస్(సూర్య)తొర్రూర్ పట్టణ కేంద్రం నుండి మహబూబాబాద్ కు వెళ్లే మార్గంలో కే వి బి నగర్ లో ఉన్న హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయం ఎనిమిదవ వార్షికోత్సవం వేడుకలను ప్రారంభం చేశారు.దేవాలయ తాంత్రి రంజిత్ పొటి.(కేరళ)అయ్యప్ప స్వామి దేవాలయం నిర్వాహన కమిటి బాధ్యులు దారం ప్రసాద్ తెలి పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి ఆలయం పదునేట్టంబాడి దేవాలయంలో శనివారం, అయ్యప్ప స్వామి ఆలయం 8వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్వామివారికి , ఉదయం గణపతి హెూమం, కలశాభిషేకం, విశేష అభిషేకాలు పుష్పాలంకర ణబి కార్యక్రమాలు దేవాలయం నిర్వాహణ కమిటీ ఆధ్వర్యం లో నిర్వహించారు.. సోమవారం రోజు కూడా పూజ లు జరుగుతాయని ఆలయ ట్రస్ట్ సభ్యులు, దాతలు అయ్యప్ప మాలధారులు, భక్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని, హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయ తాంత్రి రంజిత్ పొటి.(కేరళ)అయ్యప్ప స్వామి దేవాలయం నిర్వాహన కమిటి బాధ్యులు దారం ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమం లో బిజ్జాల వెంకటరమణ,చంద్రకళ రంగారెడ్డి,ఇమ్మడి రాంబాబు చీదర వీరన్న,దొడ్డ రఘు,కూన విజయ్ కుమార్,బిజ్జాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మీ ఇష్టానుసారం వ్యవహరిస్తామంటే ఊరుకునేది లేదు!





### వ్యాపారం చేయాలంటే తప్పనిసరిగా లైసెన్సులు తీసుకోవాలి
### బయ్యారంలో లైసెన్స్ దారులు కేవలం ముగ్గురే
### వ్యాపారం చేసేది ముప్పై మంది
### అక్రమ వ్యాపారం చేసే వారిపై ఉక్కు పాదం మోపుతున్న మార్కెట్ కమిటీ
### స్టేట్ వైడ్ లైసెన్స్ దారులు వ్యాపారం చేయాలంటే స్థానిక మార్కెట్ యార్డ్ కమిటీ అనుమతులు తీసుకోవాలి
### నిబంధనలు ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు
### మార్కెట్ యార్డ్ కమిటీ సెక్రటరీ నరేష్

బయ్యారం నవంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల పరిధిలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ సెక్రెటరీ నరేష్ మరియు సిబ్బందితో స్థానిక ఏజెన్సీ గ్రామాలైన లింగగిరి, కోటగడ్డ,కొత్తపేట, నామాలపాడు, కాచనపల్లి, కిష్టపురం, మొట్లగూడెం, సుద్దరేవు, కంబాలపల్లి, మిర్యాలపెంట, ఇసుక మీది తదితర గ్రామాల్లో ఆకస్మిక పర్యటన చేశారు. ఈ పర్యటనలో కొందరు వ్యాపారస్తులు లైసెన్సులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, మొక్కజొన్నలు కొనుగోలు చేస్తున్న ఏడు లారీలను పట్టుకొని సుమారు 35 వేల రూపాయలు జరిమానా (ఎంఫ్ )వసూళ్లు చేశారు. అనంతరం మార్కెట్ కమిటీ సెక్రటరీ నరేష్ మాట్లాడుతూ, ఖరీఫ్ సిజన్ ముగించుకొని అక్టోబర్, నవంబర్ లో ప్రారంభమయ్యే మార్కెట్ సీజన్ దృష్టిలో ఉంచుకొని కొందరూ వ్యాపారస్తులు ధనార్జనే ధ్యేయంగా ఇతర మార్కెట్ కమిటీ లైసెన్సులను ఉపయోగించుకొని మన పరిధిలో పండించే పంటల ఉత్పత్తులను నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేస్తున్నారని వారన్నారు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ పరిధిలోని దాదాపు ఎనిమిది మండలాలు ఉన్నాయని ఈ మండలాల పరిధిలో ఎవరైతే నిబంధనలు ఉల్లంగిస్తూ లైసెన్సులు లేకుండా అక్రమంగా వ్యాపారాలు చేస్తున్నారో వారందరితో లైసెన్సులు కట్టించాలానే ముఖ్య ఉద్దేశంతో నిత్యం ఏజెన్సీ గ్రామాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నామని వారన్నారు. దీని వల్ల మార్కెట్ యార్డ్ కమిటీ ఎంతో కొంత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని తెలియజేశారు. కాబట్టి వ్యాపారస్తులందరూ త్వరత గతిన లైసెన్సులు తీసుకోని బాధ్యతగా తమ



వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి చట్ట విరుద్ధంగా వ్యాపారాలు చేస్తూ మమ్మల్ని ఎవరు పట్టుకోలేరని గుట్టుచప్పుడుగా తమ వ్యాపారాలు కొనసాగిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..

**స్టేట్ వైడ్ ట్రేడింగ్ లైసెన్స్ వ్యాపారస్తులకు పలు సూచనలు!**

స్టేట్ వైడ్ లైసెన్స్ లు ఉన్న వ్యాపారస్తులు వ్యాపారం చేయాలంటే వారు ఎక్కడైతే తమ వ్యాపారాన్ని ప్రారంభిస్తున్నారో ఆ స్థానికంగా ఉండే మార్కెట్ కమిటీ సెక్రటరీ అనుమతులు తీసుకొని వారి నిబంధనలకు లోబడి వ్యాపారస్తులు కొనుగోలు చేసుకోవాల్సి ఉంటుందని, అలాగే స్థానికంగా ఉండే మార్కెట్ యార్డ్ కమిటీలో వారి సభ్యత నమోదు చేసుకొని దానికి సంబంధించిన లావాదేవీలను నిక్షిప్తంగా పొందుపరిచి మార్కెట్ కమిటీ సెక్రటరీకి అందజేయాలని, అంతేకాకుండా వ్యాపారులకు ఏమైనా సందేహాలు ఉన్న, సూచనలు కావాలన్నా సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవచ్చుననీ వారు తెలియజేశారు..

**బయ్యారంలో లైసెన్స్ కలిగిన వ్యాపారస్తులు కేవలం ముగ్గురే ఉన్నారు!**

బయ్యారం మండలంలో పలు గ్రామాల్లో వ్యాపారాలు చేస్తున్న ముప్పై మందిలో కేవలం లైసెన్స్ పొందిన వ్యాపారస్తులు ముగ్గురు మాత్రమే ఉన్నారని మిగతా వాళ్ళందరూ లైసెన్స్ లేకుండా వ్యాపారాలు చేస్తున్నారని దీనివల్ల మార్కెట్ యార్డ్ ఆదాయానికి గండిపడుతుందని కాబట్టి లైసెన్స్ లేని వ్యాపారస్తులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. లేనిపక్షంలో మార్కెట్ యార్డ్ కమిటీ నిబంధన ప్రకారం వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడానికి ఏమాత్రం వెనకాడబోమని తెలిపారు.

# గొప్ప మనసు చాటుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి



తొర్రూర్ నవంబర్ 02 మేజర్ న్యూస్( సూర్య )తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో హైదరాబాద్ మల్లా రెడ్డి కాలేజీ నందు ఇంజనీరింగ్ చదువుతున్న తేజస్విని రెడ్డి అటు విద్య లోను ఇటు క్రీడల లోనూ రానిస్తున్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందిన ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన బల్గూరి తేజస్విని మహిళల జాతీయ స్థాయి ఫెన్సింగ్ మరియు కబడ్డీ క్రీడాకారులు. గతంలో ఎన్నో రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని మెడల్స్ సాధించారు.ఈనెల 06-11-2024 నుండి 11-11-2024 వరుకు జమ్మూ అండ్ కాశ్మీర్ లో జరగబోయే ఫెన్సింగ్ జాతీయ స్థాయి పోటీలలో మన తెలంగాణ రాష్ట్ర%శీ% తరుపున పాల్గొననున్నారు..ఈ విషయం ఏమైల్యే గారి దృష్టికి రాగా వారు తక్షణమే స్పందించి క్రీడాకారులని ప్రోత్సహించడం మన బాధ్యత అని వెన్నెల ఫౌండేషన్ సారథ్యంలో ముప్పై అయిదు వేల రూపాయలు 35000 ఆర్థిక సహాయం అందించారు.ఈ సమావేశంలో వెన్నెల స్ట్రాటెజిక్ నెటవర్కింగ్ ముఖ్య కార్యనిర్వాహన అధికారి బండి చైతన్య రెడ్డి పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు



కమలాపూర్ నవంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య :న్ ఎస్ యు ఐ తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలను కమలాపూర్ మండలంలో ఘనంగా నిర్వహించారు. బస్ స్టాండ్ కూడలీ లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. బల్మూరి వెంకట్ విద్యార్థి నాయకుడిగా విద్యారంగ సమస్యలపై ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు నిర్వహించారని కొనియాడారు. రాబోయే రోజుల్లో బల్మూరి వెంకట్ ని మంత్రి పదవిలో చూడాలని విద్యార్థి లోకం ఎదురుచూస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుభాష్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎండి ఇమ్రాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ యాదవ్, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు హనుమాన్ ప్రసాద్, కమలాపూర్ మండల అధ్యక్షులు కుమార్, అరవింద్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పోతిరెడ్డి ఓదెలు, పుల్ల శోభన్ బాబు యూత్ కాంగ్రెస్ నాయకులు కొండపాక మనీష్, శనిగరపు రమేష్, చేరాల రోహిత్, దూడ శ్రీకాంత్, వైనాల వంశీకృష్ణ, సునీల్, పెనుకుల మోహన్ పాల్గొన్నారు.




# కృషి విజ్ఞాన కేంద్రంను సందర్శించిన ఆటారి డైరెక్టర్










## రైతులకు ఫ్రీగా బ్యాటరీ పంపులు,టార్పాలిన్ షీట్లు,పిపిఈ కిట్లు, గ్రైండర్లు,కోనో విడర్లు పంపిణి

### ప్రధాన శాస్త్రవేత్త,కెవికె అధిపతి డాక్టర్ రాజన్న

వరంగల్ ప్రతినిధి నవంబర్2 మేజర్ న్యూస్(సూర్య)పి.వి. నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం,మామునూర్ ను భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఆటారి పదవ జోన్ డైరెక్టర్ డాక్టర్ .షేక్ ఎన్.మీరా, విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్.యం. మహేందర్ సందర్శించారు.ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమాచార కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. షెడ్యూల్ తెగలు,కులాల ప్రణాళికలో భాగంగా వ్యవసాయ ఉపకరణలైన బ్యాటరీ పంపులు,టార్పాలిన్ షీట్లు,పిపిఈ కిట్లు,కోనో విడర్లు,గ్రైండర్ల లను రైతులకు, మహిళలకు, యువకులకు అందజేయడం జరిగింది.అనంతరం రైతులతో పెరటి కోళ్ల పెంపకం పై ముఖాముఖి చర్చను నిర్వహించడం జరిగింది.దీనిలో భాగంగా రైతులు నుంచి కెవికె ద్వారా లబ్ధి పొందిన పథకాల గురించి రాబోయే కాలంలో వారికి కావాల్సిన అవసరాల గురించి భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి,పదవ జోన్ ఆటారి డైరెక్టర్ తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ షేక్.ఎన్. మీరా ఆటారి డైరెక్టర్ మాట్లాడుతూ రైతులు,రైతు మహిళలు కృషి విజ్ఞాన కేంద్రం సేవలను ఉపయోగించుకొని వ్యవసాయ మరియు అనుబంధ రంగామైన పశుపోషణ,చేపల పెంపకం గృహ విజ్ఞానంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని,కొత్త వంగడాలను సాగు చేసి అధిక లాభాలు పొందాలని తెలియజేయడం జరిగింది.అదేవిధంగా డాక్టర్. యం.మహేందర్ విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా రైతు, మహిళలు గ్రామీణ యువకుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని తెలియజేయడం జరిగింది.డాక్టర్.ఎన్.రాజన్న ,ప్రధాన శాస్త్రవేత్త మాట్లాడుతూ గత 14 సంవత్సరాల గా కెవికె రైతుల కు వ్యవసాయం అనుబంధ రంగాలలో చేపడుతున్న నూతన సాంకేతిక విధానాలు,వివిధ పథకాల గురించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కెవికెలో నేలకోల్పబడిన వివిధ ప్రదర్శన క్షేత్రాలు అయినా పెరటి కోళ్ల పెంపకం,బయో ఫ్లాగ్ లో చేపల పెంపకం,అధిక సాంద్రతలో పత్తి పెంచే పద్ధతి, వివిధ పశుగ్రాసాల ప్రదర్శన క్షేత్రాలను సందర్శించి అలంకరణ చేపల ప్రదర్శన క్షేత్రాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తల బృందం,రైతులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్సీయం సంఘం ఆధ్వర్యంలో ఆత్మల పండుగ



డోర్నకల్ నవంబర్ 02: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండల కేంద్రంలోని ఆర్సీయం సంఘస్తులు సమాదుల పండగా నిర్వహించారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న రోమన్ క్యాథలిక్ లు నవంబర్ 2న సకల ఆత్మల పండుగ ఆల్ సోల్స్ డే ను జరుపుకున్నారు. మృతి చెందిన అనంతరం దేవుడి మన్నింపు పొందని ఆత్మల కోసం ప్రత్యేకంగా సమాధుల వద్ద విచారణ గురువుల ఆధ్వర్యంలో ప్రార్థన నిర్వహిస్తారు. స్మశానవాటికల్లో ఆత్మీయుల బంధువులు శృతి కట్టడాలను శుభ్రపరచి రంగులు వేసి పూలతో అలకరించారు. సమాధులను పూలతో అలంకరించి కొవ్వొత్తులు వెలిగించి గతించిన కుటుంబ సభ్యులు బంధువులు ఆత్మలను పరలోకానికి చేర్చేందుకు చేపట్టే ప్రత్యేక ప్రార్థనలు శనివారం ప్రారంభమయి నెలరోజుల పాటు చర్చిలో కొనసాగుతాయని పాస్టర్లు తెలిపారు.

# నేడు నిర్వహించే మండల మహాసభను జయప్రదం చేయండి

## సీపీఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్



తొర్రూరు అక్టోబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య )తొర్రూరు మండలం గుర్తూరు గ్రామంలో నిర్వహించే సీపీఎం పార్టీ 5వ మండల మహాసభను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఎండి యాకూబ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుర్తురు గ్రామంలో నిర్వహిస్తున్న మండల మహాసభకు పార్టీ సభ్యులు శాఖా కార్యదర్శులు గ్రామ పార్టీ కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు పార్టీ సానుభూతిపరులు అధిక సంఖ్యలో గుర్తురులోని వై వి నగర్ పెరుమాండ్ల జగన్నాథం పిచ్చమ్మల ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్య లు హాజరవుతున్నారని ప్రతి ఒక్కరూ ఈ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# అమరుల ఆశయ సాధనకై పోరాడుదాం






కొత్తగూడ,నవంబర్,02( మేజర్ న్యూస్ (సూర్య)నవంబర్ 1 నుండి 9 వరకు జరుగు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి ముస్మీ గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ముస్మీ ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో అమరులు కామ్రేడ్ గట్టి వీరభద్రయ్య, భూక్య అక్రు, బానోత్ రాజేందర్, లూనావ జతేశ్వర్ ల స్తూపాలపై ఎర్రజెండాలు ఎగరవేసి డప్పు కళాకారులతో భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించి సంస్మరణ సభ గట్టి సురేందర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ ఆదివాసి మారుమూల ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాలలో భాగస్వాములై వారి చివరి శ్వాస వరకు నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసి అమరులు అయ్యారని వారు అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని అమరుల ఆశయ సాధనకై ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో పార్టీ నాయకులుపసునూరి రాజమల్లు,గట్టి, నాగయ్య, పూర్ణచందర్, రామచంద్రు, జామ్లా, గట్టి సతీష్, నరేష్, పిట్టల దేవేందర్, శ్రీను, రామస్వామి, రామ్ సింగ్, నాగేష్, రాజా, భానోత్ మోహన్, భూక్య స్వామి,తదితరులు పాల్గొన్నారు.

### ఆర్‌టిసి ఉద్యోగి నా సెక్యూరిటీ గార్డ్ నా డిపో మేనేజర్ గారు వాస్తవాలు తెలుసుకోండి ప్రయాణికుల ను గౌరవించండి ఆర్‌టిసిని కాపాడండి



తొర్రూర్ నవంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య )తొర్రూరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో బస్సులు ఔటింగ్ అయ్యే దారిలో టూవీలర్ మీద వెళ్లే ప్రయాణికులను అడ్డుకుంటున్న ఆర్టీసీ సిబ్బంది కనీసం మహిళలు అని చూడకుండా నడిచి వెళ్లే వారిని కూడా అడ్డుకుంటున్నారు. దీంతో ఆర్టీసీ ప్రయాణికులు మహిళలు వృద్ధులు చిన్న పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. అతను తెలిసిన వారినైతే వదిలేస్తున్నాడు తెలియని ప్రయాణికులను ఇబ్బంది పెడుతున్న వైనం. దీంతో బైక్ పై లగేజ్ తీసుకెళ్తున్న వారు ఇబ్బంది పడుతున్నారు మరియు కార్గో సెంటర్ కు వెళ్లాలన్న కార్గో కస్టమర్లు ఇబ్బంది పడుతున్నారు మరియు ప్రాణికులతో దురుసుగా ప్రవర్తిస్తున్న వ్యక్తి దీంతో ప్రయాణికులు తీవ్ర నిరాశతో బాధపడుతూ వెను తిరిగి వెళ్ళిపోతున్న వైనం ఆర్టీసీ పై అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు వేడుకుంటున్నారు.

## మాదక ద్రవ్య వ్యతిరేక సదస్సు



డోర్నకల్ నవంబర్ 02: మేజర్ న్యూస్ (సూర్య)మాదక ద్రవ్యాలు వినియోగించడం, అక్రమ రవాణా చట్టరీత్యా నేరమని అటువంటి చర్యలను అడ్డుకోవాలని ఎస్ఐ ఉమ సూచించారు. మండల కంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రధానోపాధ్యాయులు బండి నరసింహారావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తి,కుటుంబం, సమాజం పై ఎలాంటి దుష్ప్రభావం ఉంటుందో తెలియజేస్తూ పాఠశాల లోని స్మార్ట్ టీవీ ద్వారా పాటలు, షార్ట్ ఫిల్మ్ ను ఉపాధ్యాయులు చూపించారు. అనంతరం పోస్టర్లు విడుదల చేసి, ప్రతిజ్ఞ చేయించారు. అప్పిరెడ్డి, శంకర్, శ్రీనివాస్, వసంత రాణి, అమీనా, సాయబ్ అలీ,సమిత, బిచ్చ,శ్యామల మాలతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన ఆర్‌డి వో



తొర్రూర్ నవంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య )తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని నూతన ఆర్‌డివో గణేష్.బాధ్యతలు స్వీకరించిన అనంతరం మర్యాద పూర్వకంగా కలిసిన తొర్రూరు డివిజన్ నూతన ఆర్డీఓ గణేష్.కార్యక్రమం లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం అధికారి నరసింహస్వామి, సంబంధిత విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



### గిరిజన ఆశ్రమ పాఠశాల మెస్ చార్జీలు పెంచినందుకు సీఎం కు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు

గూడూరు నవంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య): గురుకుల విద్యార్థుల మెస్ చార్జీలు పెంచినందుకు మండలంలోని దామరవంచ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు శనివారం.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం విక్రమార్కచిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ హేమంత్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థులకు మంచి పోషకాహారం అందించాలన్న ఉద్దేశంతో పాత మిస్ చార్జీల కంటే ఐదవ తరగతి నుండి ఏడో తరగతి వరకు 31 నుండి 41 రూపాయలు ఎనిమిదో తరగతి నుండి పదవ తరగతి వరకు 36 నుండి 51 రూపాయలకు ఇంటర్ మొదటి సంవత్సరం నుండి రెండో సంవత్సరం వరకు 50 రూపాయల నుండి 70 రూపాయలకు పెంచడం జరిగిందని మెస్చార్జీలు పెంచేందుకు కృషి చేసిన గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శరత్ గురుకులాల కార్యదర్శి సీతాలక్ష్మి మేడంకు కృతజ్ఞతలు తెలియజేశారు 1-!!-2024 నుండి పెరిగిన మిస్ చార్జీలు అమల్లోకి వస్తాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమేష్ పాఠశాల కళాశాల హాస్టల్ వార్డెన్ అధ్యాపకులువిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# రిజర్వేషన్ ఖరారు చేసే అంశం పై బహిరంగ విచారణ కార్యక్రమం




మహబూబాబాద్జిల్లా ప్రతినిధి, నవంబర్2,మేజర్ న్యూస్(సూర్య): హన్మకొండ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో శనివారం రాష్ట్ర తెలంగాణ వెనుకబడిన తరగతులు కమీషన్ గౌ.గోపిశెట్టి నిరంజన్ చైర్మన్ బృందం ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్రములో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన రిజర్వేషన్ ఖరారు చేసే అంశం పై బహిరంగ విచారణ కార్యక్రమం జరిగింది.మహబూబాబాద్ జిల్లా నుండి (27) పిటిషనర్లు , పాల్గొన్నారు.జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో ఈ సమావేశంలో హాజరయ్యారు.మహబూబాబాద్ జిల్లాకు చెందిన భూపతి మల్లయ్య, వీరముష్టి కులం నుండి వినతి సమర్పించారు. తమ కులం పేరు వీరభద్ర కులం గా మార్చాలని కోరారు.వేముల వెంకన్న మాట్లాడుతూ పద్మశాలి కులాలకు సంబంధించి మహబూబాబాద్ పట్టణంలో టెక్స్టైల్ పార్కు సేకరణ కోసం 200 ఎకరాల భూమిని కేటాయించాలని తద్వారా 20వేల మందికి ఉపాధి అవకాశాలు ఉంటాయని కోరారు.గాండ్ల సంక్షేమ సంఘం డాక్టర్ నాగవాణి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని దేవాలయాలలో దీపం నైవేద్యం కోసం నూనెను సమర్పించేది తామే అని తమకి అన్ని దేవాలయాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తమ కులాన్ని బీసీ బి నుండి బీసీఏకి మార్చాలని వారు కోరారు.దంతాలపల్లి కి చెందిన తురుపాటి వెంకటేష్, పర్వతం తిరుపతయ్య, బేడ బుడగ జంగాలు, తమకు విద్య ఉపాధి రంగాల్లో అవకాశం కల్పించాలని ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎస్సీ సబ్కాస్టులో ఉన్నామని వారికి మరిన్ని అవకాశాలు కల్పించాలని సంచార ప్రాంతాలలో ఉపాధి ఉన్నచోటనే సర్వేను నమోదు చేయాలని కోరారు.ఇలా సుమారు ఉమ్మడి జిల్లా కు సంబంధించి (236) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.మహబూబాబాద్ జిల్లాకు చెందిన వివిధ కుల సంఘాల నాయకులు (27) దరఖాస్తులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం అధికారి నరసింహస్వామి, సంబంధిత విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఉపాధ్యాయులకు ట్రెజరీ ఐడి ప్రాన్ నెంబర్లను వెంటనే కేటాయించాలి

### పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ



మహబూబాబాద్ రూరల్, నవంబర్ 02, మేజర్ న్యూస్(సూర్య):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించి నియామక ప్రక్రియను వేగావంతంగా నిర్వహించిన డీఎస్సీ 2024 ఉపాధ్యాయులకు వెంటనే ప్రాన్ నెంబర్ ఎంప్లాయ్ ఐడి లను కేటాయించాలని పిఆర్టియూటీఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు సంకా బద్రి నారాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో 361 మంది ఉపాధ్యాయులు డీఎస్సీ 2024ద్వారా నియామకం కాబడ్డారని ఆయన అన్నారు. వారికి వేతనాలు చెల్లించడానికి అవసరమైన ప్రాన్ నెంబర్లను, ఎంప్లాయ్ ఐడి నెంబర్లను ఖజానా శాఖ వెంటనే ఇవ్వాలని ఆయన జిల్లా ఖజానా శాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూక్య రామోజీ నాయక్, కాపర బోయిన సుజాత మండల బాధ్యులు కె. నాగరాజు,బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాడబోయిన స్వామి మాతృమూర్తికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు



దేవరుప్పుల నవంబర్ 02 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాడబోయిన స్వామి మాతృమూర్తి కాడబోయిన లచ్చుమ్మ శనివారం మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపెల్లి మహేష్ మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్ మాజీ ఎంపీటీసీ దుబ్బాక కవిత రత్నాకర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ కాశబోయిన నాగేష్ కాశబోయిన మల్లేష్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు గ్రామస్థులు తదితరులు.

## బీటీ రోడ్డు మంజూరి చెయ్యాలని కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కు వినతి

### -వేములపల్లి సబ్ స్టేషన్ నుండి మద్దిరాల గ్రామానికి



దంతాలపల్లి నవంబర్ 02 (సూర్య మేజర్ న్యూస్) మండలం వేములపల్లి గ్రామ సబ్ స్టేషన్ నుండి మద్దిరాల గ్రామానికి బీటీ రోడ్డును మంజూరు చేయాలని డోర్నకల్ శాసనసభ్యులు జాటోత్ రామచంద్రనాయక్,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామ్యూల్ కు శనివారం మరిపెడ బంగ్లాలో కలిసి వినతి పత్రం అందించిన వేములపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షుడు గుండగాని సైదులు,హేమ్లా నాయక్,సందు లింగయ్య,నాగిరెడ్డి మల్లారెడ్డి, రవి,గుమ్మడవెల్లి సతీష్, రవి,శీను తదితరులు పాల్గొన్నారు

## శ్రీకాంత్ గౌడ్ స్వగృహంలో కలిసిన గౌడ కుల పెద్దమనుషులు





దేవరుప్పుల నవంబర్ 02 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన చిన్న గుంటి పెద్ద గుంటి గౌడ పెద్దమనుషులు ఇటీవల నూతనంగా ఎన్నికైన విషయం తెలిసిందే ఈ సందర్భంగా శనివారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ గ్రామానికి రాగ పెద్దగుంటి చిన్న గుంటి పెద్దమనుషులు మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన పెద్ద మనుషులను బబ్బురి శ్రీకాంత్ గౌడ్ అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూతన పెద్దమనుషులు గోడిశాల బిక్షపతి, పెద్దగోని శ్రీను, మామిండ్ల యాదయ్య, కారుపోతుల నారాయణ, బబ్బూరి యాదగిరి, పెద్దగోని వెంకటయ్య కారుపోతుల భాస్కర్, కారుపోతుల సత్తయ్య, పెద్దగోని సిద్దయ్య, ఉడుగుల ప్రభాకర్, చంద్రగిరి కొమరయ్య, కన్న రవి, గుడిశాల రమేష్, దుబ్బ ఎల్లయ్య, గోడిశాల చిరంజీవి, చంద్రగిరి సంపత్,గొడిశాల శివ, కారుపోతుల సందీప్, కారుపోతుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు జన్మదిన వేడుకలు



### - నల్ల శ్రీరాములుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

దేవరుప్పుల నవంబర్ 02 (మేజర్ న్యూస్ సూర్య):కాంగ్రెస్ దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు జన్మదిన వేడుకలు శనివారం దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామ పరిధి జనగామ - సూర్యాపేట జాతీయ ప్రధాన రహదారి పక్కన గల వివేరా హోటల్ లో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నల్ల శ్రీరాములును శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ నల్ల శ్రీరాములు చురుకుగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్నారని, భగవంతుని చల్లని దీవెనలు, ఆశీస్సులే ఆయనకు బలాన్ని ఇస్తాయని, నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుడిని కోరుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ పాలకుర్తి మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి కొడకండ్ల మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ దేవరుప్పుల మండల నాయకులు రెడ్డిరాజుల రమేష్ పులిగిల్ల వెంకన్న లొడంగి అశోక్ అఖిల్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కో-ఆర్డినేటర్ మాసంపల్లి సాత్విక్ పటేల్ పార్టీ ముఖ్య నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కులగణన అంశాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలి




### -ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

### ఈ నెల 6 నుండి ఇంటింట సర్వే

మరిపెడ,నవంబర్2,మేజర్ న్యూస్(సూర్య):కులగణన అంశాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సూచించారు. శనివారం మరిపెడ లోని భార్గవ ఫంక్షన్ హాలులో కుల గణన పై విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ మరియు డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి మరియు డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ లు పాల్గొన్నారు. నిర్దిష్ట ప్రాంతం లేదా దేశంలోని వివిధ కుల సమూహాల పంపిణీపై సమగ్ర డేటాను సేకరించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపట్టనున్నట్లు తెలిపారు. తెలంగాణలో నవంబర్ 6 నుంచి కులగణన ప్రక్రియను



ప్రారంభించనున్నారు.కుల గణనతో బీసీల్లో పెనుమార్పులు రాబోతున్నాయని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ, హైకోర్టు ఉత్తర్వుల మేరకే కులగణన చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్థానిక సంస్థలు, ఇతర రంగాల రిజర్వేషన్లపై ఆలోచన చేస్తున్నామని, డిసెంబర్ లో సర్వే నివేదికను ప్రభుత్వం ముందు ఉంచుతామన్నారు. నవంబర్ 6 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా కులగణన జరగనుంది. ఇందుకోసం 75 ప్రశ్నలను సిద్ధం చేశారన్నారు. కుటుంబసభ్యుల పేర్లు, మతం, కులం, వయసు, మాతృభాష, మొబైల్, రేషన్ కార్డు నంబర్, విద్య, ఉద్యోగం, వృత్తి, ఆదాయం, భూములు, ఇల్లు, రిజర్వేషన్ ప్రయోజనాలు, వలసలు, ఐదేళ్ల నుంచి తీసుకున్న లోన్ల గురించి ఇన్ఫర్మేషన్ అడుగుతారు. ఎలాంటి ఫొటోలు, డాక్యుమెంట్లు తీసుకోరన్నారు. సర్వే టైంలో కుటుంబ యజమాని ఒకరు ఉంటే సరిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యూగేందర్ రెడ్డి,ఆయా మండలాల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు,మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విస్తృతంగా జనవిజ్ఞాన సభ్యత్వ నమోదు








మరిపెడ,నవంబర్02,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మునిసిపల్ కేంద్రంలో విస్తృతంగా జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు కార్యక్రమం జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు బయగాని రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో మూఢనమ్మకాలు పారదోలాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మూఢనమ్మకాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మంత్రాలు చేతబడులు వంటివి గ్రామాలలో ప్రజలు నమ్మొద్దని అన్నారు. మండలంలో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. మండల తహసిల్దార్ సైదులు, మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఆక్తర్, సీతారాంపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రు, మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయ బృందానికి సభ్యత్వాలను అందించడం జరిగిందని మండల అధ్యక్షుడు రామ్మోహన్ తెలిపారు. ఈ కార్య క్రమంలో జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు జనార్ధనా చారి, చెకుముకి కన్వీనర్ సుభాన్, కోశాధికారి లాల్ చంద్, పర్యావరణ కన్వీనర్ మంగు, సామాజిక న్యాయం విభాగం శ్రీశైలం, సమతా కన్వీనర్ రాజకుమారి, కార్యదర్శి స్వప్న, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో క్రీడలు నిర్వహించడం అభినందనీయం














**ఎమ్మెల్యే మురళీ నాయక్**
**ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ,మార్కెట్ కమిటీ చైర్మన్**
**రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం**
**స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు**
**అండర్ 17 అండ్ 19 విభాగంలో**
**బాస్కెట్ బాల్, ఉషు పోటీలు**

**పాల్గొననున్న ఉమ్మడి పది జిల్లాల 20 జట్ల 300 మంది క్రీడాకారులు, 200 మంది అధికారులు**
**మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో మూడు రోజుల పాటు నిర్వహణ**

కేసముద్రం, నవంబర్ 02, మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్ర స్థాయిలో క్రీడలు నిర్వహించడం అభినందనీయమని, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమిని పట్టించుకోకుండా మళ్ళీ గెలుపు కోసం దీక్షతో సాధించాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ సూచించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎసీజిఎఫ్) ఆధ్వర్యంలో కేసముద్రం జడ్పీఎస్ఎస్ ఆవరణలో శనివారం రాత్రి జరిగిన క్రీడా పోటీలకు ముఖ్య అథితులుగా ఎమ్మెల్యే మురళి నాయక్ , ఎంపీ పోరిక బాలరాం నాయక్,ఎమ్మెల్సీ తకళ్లపల్లి రవీందర్ రావు , మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డిలు పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, సాధనతోనే శారీరకంగా, మానసికంగా ఉత్సాహాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. కూలిపోయిన హై స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులు కేటాయించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈసందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ ఎంపీ నిధులనుంచి షటిల్ బ్యాడ్మింటన్ కోర్టు, రూ. 2 కోట్ల నిధులతో పాఠశాలలో నూతన బిల్డింగ్ ఏర్పాటు చేస్తామని ఎంపీ తెలిపారు. క్రీడాకారులుగా ఎదిగేందుకు పట్టుదలతో ఆటల్లో రానించి పోటిల్లో గెలవాలని పేర్కొన్నారు. అదేవిదంగా ఎమ్మెల్సీ రవీందర్ రావు మాట్లాడుతూ నేను సైతం ప్రభుత్వం పాఠశాలలోనే చదువుకున్నానని, చాలామంది నిరుపేద విద్యార్థులు చదువుకుంటున్నారని చదువుతో పాటు క్రీడలపై శ్రద్ద చూపాలన్నారు. ఈపోటీలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్, వూషూ పోటీలు శనివారం నుంచి 4వ,తేదీ వరకు కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగనున్నాయి. మూడు రోజుల పాటు బాస్కెట్ బాల్ అండర్ 17, వూషూ 17, 19 ఏళ్ల విభాగంలో నిర్వహిస్తుండగా ఈ పోటీల్లో రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాల నుంచి 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.లీగ్ కు నాకౌట్ పద్ధతిలో ఈ రెండు క్రీడల్లో డే అండ్ నైట్ మ్యాచ్ లు నిర్వహించేందు కు స్థానిక జడ్పీ హై స్కూల్, సెయింట్ జాన్స్ స్కూళ్లలో ఏర్పాట్లు చేశారు. క్రీడాకారులు, అధికారులకు మూడు రోజుల పాటు భోజన వసతి నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేశారు.ఈ పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రం, పతకాలను అందజే యనున్నారు.ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు ఈనెల 20 నుంచి 21 వరకు చత్తీస్ ఘడ్రాష్ట్రం లోని రాజ నందన్ లో బాస్కెట్ బాల్, జమ్ముకశ్మీర్లో నిర్వహించే వూషూజాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, క్రీడా పోటీల ఆర్గనైజర్ రావుల మురళి, డివైఎస్ఓ జ్యోతి, ముల్లంగి ప్రతాప్ రెడ్డి, రమేష్ రెడ్డి, క్రీడా పోటీల నిర్వహకులు,పాఠశాల ప్రధా నోపాధ్యాయులు బందెల రాజు, బండారు నరేందర్, క్రీడా పోటీల ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చెడుపల్లి ఐలయ్య, నాగనబోయిన వెంకటేశ్వర్లు,ముదిగిరి సదయ్య, సింగారపు ఉపేందర్ తో పాటు పలువురు గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన మైనారిటీ కళాశాల విద్యార్థులు




మహబూబాబాద్ రూరల్, నవంబర్ 02, మేజర్ న్యూస్(సూర్య): ఇటీవల హన్మకొండలో 25 నుండి 29 వరకు నిర్వహించిన జిల్లా స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ లో మానుకోట జిల్లా కేంద్రంలోని స్థానిక మైనార్టీ కళాశాల విద్యార్థులు పాల్గొని విజయదుందుభి మోగించారు ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన 21 మంది విద్యార్థులను మరియు విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని నింపిన కోచ్ మరియు పిఈటిని కళాశాల ప్రిన్సిపాల్ ఎండి రహీం హుస్సేన్ ప్రసంశించి అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకుంటూ రాబోయే రాజు రోజు రోజుల్లో ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుచుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ తేజావత్తు జవహర్లాల్ ,,ఫిజికల్ డైరెక్టర్ రవీందర్ ఉపాధ్యాయ బృందం శంకర్ రాజా సుధా కళ్యాణ లక్ష్మి, నాగుల మీరా, ప్రశాంత్, నాగరాజు తదితరులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు

# రాష్ట్ర చరిత్రలో కుల గణన ఒక సువర్ణ అధ్యాయం






**పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా కుల గణన కార్యక్రమం**

**ప్రజా అభ్యున్నతి, అభివృద్ధికి కాంగ్రెస్ తోడ్పాటు**

**అన్ని కులాల సముచిత స్థానం కోసమే కుల గణన**

**దొంగ యూట్యూబ్ ఛానెల్స్ పెట్టి ప్రజలను తప్పు ద్రోవ పట్టించే ప్రయత్నాల్లో ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం**

హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 02, మేజర్ న్యూస్ సూర్య:దేశ రాష్ట్ర చరిత్రలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కుల గణన పక్రియ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల, పార్టీ అధ్యక్షుల నాయత్వములో జరగనున్నదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం రోజున హనుమకొండ డీసీసీ భవన్ లో ఏఐసీసీ ఆదేశాలనుసరం, టీపీసీసీ పిలుపు మేరకు హనుమకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షతన జరిగిన కుల గణన సర్వే పై అవగాహన కార్యక్రమం, విస్తృత స్థాయి సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య ,ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి , కేఆర్ నాగరాజు , రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ రియాజ్ లు పాల్గొన్నారు.

దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ తీసుకోని ఒక మహోన్నత కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే నాయిని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల జీవన, వైవిద్య అంశాలను సర్వే ద్వారా తీసుకుని అందరికీ లబ్ది చేకురే విధంగా కార్యాచరణ ముందుకు సాగుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భూ సంస్కరణ చట్టం, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ చట్టం, ఎస్సీ ఎస్టీ ప్లాన్ తీసుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి సామజిక,ఆర్థిక ప్రయోజనాలు సమాకుర్చాలానే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల నాయకత్వములో మరింత పటిష్టం చేసే పక్రియ కొనసాగుతుంది. గతపదేళ్లలో కుల గణన చేయలేక,కుటుంబ సర్వే నిర్వహించుకుని తమ రాజకీయ ప్రయోజనాలకు గత ప్రభుత్వ నాయకులు ఉపయోగించుకున్నారని మండిపడ్డారు.గత పదేళ్లలో ఒక్క పరీక్ష నిర్వహించలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వ పరీక్షలు నిర్వహిస్తే అగ్రవర్ణలకు లబ్ది చేకూరుతుందని తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. చాలా మంది రాజకీయ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు బీసీలకు 52% శాతం కావాలని మాట్లాడినా ,ఇటీవలే నిర్వహీంచిన అన్ని పరీక్షల ఫలితాల్లో 57%శాతం బీసీ లకు రావడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా అన్ని వర్గాల ప్రజలకు, అన్నికులాలను సమదృష్టితో పరిపాలిస్తుందని తెలిపారు.పదేళ్ల బీజేపీ ప్రభుత్వంలో 2021లో జరగాల్సిన కులగణన ఇంత వరకు నిర్వహించిలేదని గుర్తుచేశారు.పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఒత్తిడి తో 2025లో కుల, జన గణన ఉంటుందని పలికారు. రాజ్యాంగన్ని నిర్వీర్యం చేయాలనే బీజేపీ ప్రభుత్వ ఆలోచనలు ముందుకు వెళ్లే పక్రియను కాంగ్రెస్ పార్టీ అడ్డుకట్ట వేసిందన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రముక విశ్లేషకులు,బీసీ కుల నాయకులు, పెద్దలు సూచనలు సలహాలను తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కురపాటి వెంకట నారాయణ, కేయు ఈసి మెంబర్ పుల్లూరి సుధాకర్, తిరుణహరి శేషు ప్రజా ప్రతినిధులు,బీసీ సంఘాల అధ్యక్షులు,నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరుకున్న బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్

### మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు





హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 02, మేజర్ న్యూస్ సూర్య:స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషా (కుల గణన )పై ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా శనివారం నిర్వహించే సమీక్షా సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్,రంగు బాల లక్ష్మి లకు హరిత కాకతీయ వద్ద వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు , వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు , ఇవి శ్రీనివాస్ రావు ,అనిల్,బొమ్మనాపెల్లి,అశోక్ రెడ్డి ,కార్పొరేటర్ సయ్యద్ విజయ రాజాలి, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు శ్రీమతి బంక సరళ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్,అంబేద్కర్ రాజు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హమాలి కార్మికుడు మృతి చెందడం పట్ల

## 3 తేదీ మార్కెట్ బంద్

### మార్కెట్ సూపర్వైజర్ కు వినతి పత్రం అందజేసిన కార్మికులు




పరకాల రూరల్ నవంబర్ 2 మేజర్ న్యూస్:పరకాల వ్యవసాయ మార్కెట్ యార్డు లో గత 30.సంవత్సరాలుగా హమాలీ కార్మికుడిగా పని చేస్తున్నా. హమాలీ కార్మికుడు. బొట్ల మొగిలి, గత నెల తేది:30. బుధవారం రోజున మరణించారు. అందుకుగాను ఆదివారం తేది:03. పరకాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ బంద్ చేయగలరని మార్కెట్ సూపర్వైజర్ కి హమాలి కార్మికులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హమాలీ అధ్యక్షులు లంకదాసరి అశోక్, హమాలీమేస్త్రీలు..ఐలయ్య..శంకర్.డబ్బా రాజయ్య.రవి..భద్రయ్య..యాదగిరి.తదిత కార్మికులు పాల్గొన్నారు.

# కుల గణనతోనే ప్రతి ఒక్కరికి న్యాయం

**మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎంపీలు డాక్టర్ కడియం కావ్య చామల కిరణ్ కుమార్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



జనగామ అర్బన్ నవంబర్ 02, మేజర్ న్యూస్ : కుల గణనతోనే ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుతుందని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి అన్నారు. జనగామ మండల కేంద్రంలోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వే పై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, యాదాద్రి భువనగిరి జిల్లా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జనగామ జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన చేయాలని ఉద్దేశంతో నవంబర్ తేదీలోపు కులగణనను పూర్తి చేయాలనే సంకల్పంతో ఉందని అన్నారు. రాహుల్ గాంధీ గతంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన భారత్ జూడో యాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే కులగణను చేపడతామని చెప్పిన వాగ్దానం లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాహుల్ గాంధీ ఆలోచనతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్టంలో కులగణన చేసి తీరుతామని ముందడుగు వేశారన్నారు. కుల గణనతో ప్రతి ఒక్కరికి సమన్యాయం జరుగుతుందన్నారు. కులగణలో 85 వేల మంది సిబ్బందిని వినియోగిస్తున్నామని, 150 ఇండ్లను ఒక డివిజన్ గా ఏర్పాటు చేసి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో 56 అంశాలను ప్రస్తావించడం జరుగుతుందన్నారు. సర్వే చేయడానికి ఇంటికి వచ్చిన అధికారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అండగా ఉండి ప్రతి కుటుంబం వద్ద సర్వే వివరాలను వివరించే విధంగా అధికారులకు సహకరించాలన్నారు.సర్వే పై కొందరు కావాలని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని వారి మాటలు ప్రజలు నమ్మొద్దని అన్నారు. కేంద్రంలో బీసీ ప్రధాని ఉన్నప్పటికీ బీసీలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. బిజెపికి బడుగు బలహీన వర్గాలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కుల గణనకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విద్య వ్యవస్థను భ్రష్టు పట్టించిందని అన్నారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ గురుకులాలను నిర్మిస్తున్నారని తెలిపారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పుల భారాన్ని మోస్తూ ప్రతి నెల వడ్డీలు కడుతూనే సంక్షేమ పథకాలను ప్రోత్సహిస్తూన్నారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే 42 లక్షల మంది రైతుల ఖాతాల్లో 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో నియంత పోకడలతో రాష్ట్రాన్ని దోచుకున్నారని, ఈ దోపిడి కారణంగానే కల్వకుంట్ల కవిత జైలు పాలయ్యారని పేర్కొన్నారు. కేటీఆర్ నేను ఒక్కడినే నిజాయితీపరుడిని అన్నట్టు మాట్లాడుతున్నారని, 2014 ఎన్నికల అఫిడవిట్ లో కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు 2023 అఫిడవిట్ లో పదేళ్లలో వేలకోట్ల ఆస్తుల ఏలా పెరిగేయో చెప్పాలని డిమాండ్ చేశారు. పదవుల కోసం బిజెపి నాయకులు పగటి కలలు కంటూ ఒకరిపై ఒకరు పోటీపడి మీడియా సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నారని, ఏ ఒక్కరోజు బిజెపి నాయకులు అందరూ కలిసికట్టుగా మీడియా సమావేశం ఏర్పాటు చేయలేదని ఎద్దేవా చేసారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా బిజెపి నాయకులు నరేంద్ర మోడీని ఒప్పించి రాష్ట్ర అభివృద్ధికి 50వేల కోట్ల రూపాయలను గ్రాంట్ గా తీసుకొచ్చి అప్పుడు తెలంగాణ ప్రజల ముందు మాట్లాడాలని అన్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సదర్ సంబరాలు





హైదరాబాద్, నవంబర్ 02, న్యూస్: సదర్ వేడుకలు భాగ్యనగరంలో ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా సదర్ వేడుకలు గ్రేటర్ హైదరాబాద్ తోపాటు నగర శివారులో మొత్తం 40 ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. యాదవుల సాంస్కృతిక ప్రతీకగా సదర్ ఉత్సవాలను జరుపుకుంటారు. యాదవులు ప్రతి యేటా దీపావళి సందర్భంగా సదర్ సమ్మేళనం జరపడం అనవాయితీగా వస్తుంది. హైదరాబాద్ లో జరిగే ప్రధాన ఉత్సవాల్లో ఈ ఉత్సవం ఒకటి. నగరం లోని యాదవులు మాత్రమే సదర్ ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. దీపావళి ముగిసిన రెండు రోజులకు జరుపుకునే ఈ ఉత్సవాలు అంబర్ పేట పరిధిలోని అలీ కేఫ్ సమీపంలో అత్యంత సంబురంగా జరిగాయి. దీన్ని దున్నపోతుల ఉత్సవం అని కూడా పిలుస్తారు. అలంకరించిన దున్నపోతులతో యువకులు కుస్తీ పట్టడం సదర్ ఉత్సవం ప్రత్యేక విశేషం. ఇందులో చిన్నా, పెద్దా అంతా కలిసి సంతోషంగా సంబురాల్లో పాల్గొని ఉత్సాహంగా గడుపుతారు. ఏది ఏమైనా ఈ సారి జరిగిన సదర్ ఉత్సవం మాత్రం అందరినీ ఎంతగానో ఆకట్టుకుందనే చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ యాదవ్, నరేష్ యాదవ్, దూషిక యాదవ్, హర్షిత్ యాదవ్, రిషిక యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





